**విలేకరులు కావలెను**

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న

తీన్మార్ తెలుగు దిన పత్రిక

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు

జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,

జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు

9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 102 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 14 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# కేసీఆర్ సర్కార్‌లో రైతులకు బేడీలు

## భూములు ఇవ్వమని చెబితే బేడీలా..!



వివరాలు 2లో..

**14 రోజులుగా జిల్లా జైలులో రైతులు**

**రైతులపై నాన్ బెయిలబుల్ కేసులా..?**

**తీవ్రంగా తప్పుపడుతున్న రైతు సంఘాలు**

తెలంగాణలో రైతుల పరిస్థితి అగమ్యగొచరంగా ఉన్నది. సాగు చేసిన పంటపై వర్షాలతో కలిగిన నష్టాలు ఒకటైతే.. తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు.. కొనుగోలు సెంటర్లలో తరుగుపేరుతో మరో రకంగా అన్యాయానికి గురవుతున్నారు. ఇక ప్రభుత్వ అభివృద్ధి పనులలో భాగంగా రైతుల భూములు కావాల్సి రాగా సరైన ధర ఇవ్వడం లేదని వక్తం చేస్తున్నందుకు తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయం యావత్ రైతుల మనసులను కలతకు గురించేస్తున్నది. రైతులకు బేడీలు వేసే పరిస్థితికి ప్రభుత్వం దిగజారిందా.. లేక ప్రభుత్వానికి రైతులంటే ఇంత చిన్న చూపా.. అంటూ విపక్షాలు, రైతు సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. - తీన్మార్ న్యూస్, తెలంగాణ బ్యూరో



2లో

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ**

శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటలు



2లో

**బస్సుల్లో ఉచిత ప్రయాణం మాకొద్దు మందుబాబుల విజ్ఞప్తి**

మద్యం ధరలు తగ్గించండి



2లో

**కేయు పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం**

మొదటి రోజు 66 మంది డిబార్



**రికార్డ్స్‌ను ధ్వంసం చేసిన అధికారులపై కేసులు నమోదు చేసే విధానం**

మాయం చేసినా.. ధ్వంసం చేసినా ఐదు సంవత్సరాల వరకు జైలు

సాక్ష్యాధారాలను లేకుండా చేస్తే శిక్ష తప్పదు

**మినీ టెక్స్ టైల్ పార్కు శంకుస్థాపనకు తేదీ కూడా ఖరారు**

ఈనెల 17న చేయనున్న మంత్రి కేటీఆర్

టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగావకాశాలు





## పేదల గుడిసెలు కూల్చివేతతో నెలకొన్న ఉద్రిక్తత

**మహబూబాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా కలెక్టరేట్ సమీపంలో ప్రభుత్వ భూమిలో వెలసిన గుడిసెలను అధికారులు మంగళవారం తొలగించారు. 255/1 సర్వే నెంబర్ లోని పదెకరాల భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను మున్సిపల్ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తొలగింపును అడ్డుకునేందుకు పేదలు యత్నించడంతో భారీగా పోలీసులు మోహరించారు. ఈ క్రమంలో అధికారులతో గుడిసెవాసుల వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు వెళ్ళిపోవాలంటూ గుడిసె వాసుల ఆందోళన చేపట్టారు. గుడిసె వాసులను బలవంతంగా పోలీసులు నెట్టివేసి గుడిసెలు తొలగించారు. కాగా అధికారులు పేదలు వేసుకున్న గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టడం ఇది నాలుగోసారి.



2లో..

## ఆడబిడ్డల సంక్షేమంలో తెలంగాణకు ఎదురులేదు

**సంక్షేమ పథకాల్లో దేశానికే ఆదర్శం తెలంగాణ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** ఆడబిడ్డల సంక్షేమంలో, మహిళా సాధికారతలో తెలంగాణకు ఎదురులేదని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఆకాశంలో సగం కాదు, ఆమే ఆకాశం అని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదుల అవ్వల వరకు కంటికి రెప్పలా కాపాడుతోందన్నారు. సంక్షేమంలో సగం కాదు, ఆమే అగ్రభాగం అని కేటీఆర్ అన్నారు. అమ్మఒడి వాహనమైనా, ఆరోగ్యలక్ష్మి పథకమైనా, నీతి ఆయోగ్ ప్రశంసల వర్షం, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హర్షం దక్కిందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. భర్తను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు ఒక అన్నలా, ఒంటరి మహిళలకు తండ్రిలా, ఆడబిడ్డలకు మేనమామలా, అవ్వలకు పెద్దకొడుకులా, కొండంత అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌ను యావత్ మహిళా లోకం మనసారా ఆశీర్వదిస్తుందన్నారు.



2లో..

**రైలు ప్రమాదంలో మరణించిన 288 మందికి దశ దినకర్మ**

ప్రపంచవ్యాప్తంగా ఔదార్యం చాటుకున్న బహనాగ గ్రామస్థులు



2లో..

## సిజేరియన్లలో తెలంగాణ టాప్..?

**70 శాతానికి పైనే సిజేరియన్లు**

**సర్కారీ దవాఖానాల్లోనూ అదే తీరు**

# కేసీఆర్ సర్కార్‌లో.. రైతులకు బేడీలు

భూములు ఇవ్వమని చెబుతే బేడీలా..!

14 రోజులుగా జిల్లా జైలులో రైతులు

రైతులపై నాన్ బెయిలబుల్ కేసులా..?

తీవ్రంగా తప్పుపడుతున్న రైతు సంఘాలు



**తెలంగాణ బ్యూరో, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాణాలకు తెగించి కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని జరుగుతున్న సంఘటనలను చూస్తే అర్థమవుతున్నది. భూములు ఇవ్వమని చెబుతున్న రైతులకు కేసీఆర్ సర్కార్ బేడీలు వేస్తోంది. తాజాగా మరోసారి తెలంగాణ రైతులకు బేడీలు వేసి భువనగిరి కోర్టులో హాజరుపర్చింది. రాష్ట్ర సర్కారు తీరుపై సర్వత్రా విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న సర్కార్ మరోసారి రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపర్చింది. అసలేం జరిగింది..

హైదరాబాద్, వరంగల్ హైవే, యాదాద్రి రోడ్డు విస్తరణకు భూములను సేకరించే పనిలో పడింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే సాగు చేసుకుంటున్న తమ భూములను ఇచ్చేది లేదని రైతులు తెగేసి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు ఇచ్చే రేటుతో తాము మరోచోట వంద గజాల భూమి కూడా కొనలేమని చెబుతున్నారు రాయగిరి రైతులు. తమ భూములను ఇచ్చేది లేదని గత కొంతకాలంగా రాయగిరి రైతులు పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డిని అడ్డుకున్నందుకు రైతులపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేశారు పోలీసులు. ఇప్పటికే రాయగిరి రైతులు మూడుసార్లు తమ భూములను కోల్పోయారు. మరోసారి తమ భూములను ఇచ్చేది లేదని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే కాళేశ్వరం-బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం కోసం రైతులు భూములు కోల్పోయారు. అయితే.. భూమికి భూమి తిరిగి ఇవ్వాలని రాయగిరి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం రైతుల డిమాండ్లకు తలొగ్గడం లేదు. ప్రస్తుతం రైతులకు బేడీలు వేసి, భువనగిరి కోర్టులో హాజరుపర్చడంపై విపక్షాలతో పాటు రైతు సంఘాలు ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి.

- రైతులను భువనగిరి పీడీఎం కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. 14 రోజులుగా నల్గొండ జిల్లా జైలులో ఉన్నారు. 14 రోజుల రిమాండ్ అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు పోలీసులు. రిమాండ్ లో ఉన్న ఆరుగురు రైతులకు సోమవారం (జూన్ 12న) రోజు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది కోర్టు. మంగళవారం (జూన్ 13న) నలుగురు రైతులను నల్గొండ జైలుకు తరలించనున్నారు పోలీసులు. బెయిల్ ఆర్డర్ కాపీలు నల్గొండకు చేరిన అనంతరం రైతులు విడుదల కానున్నారు.

# సిజేరియన్లలో తెలంగాణ టాప్..?

70 శాతానికి పైనే సిజేరియన్లు

సర్కారీ దవాఖానాల్లోనూ అదే తీరు

**హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలంటూ వైద్యులకు సర్కారు టార్గెట్. సర్కారీ దవాఖానాల వైపు గర్భిణులను ఆకట్టుకునేందుకు కేసీఆర్ కిట్. అబ్బాయి పుడితే రూ.12 వేలు, అమ్మాయి పుడితే రూ.13 వేల చొప్పున ప్రోత్సాహకాలు. రెండు ప్రసవాల దాకా ఈ స్కీమ్ అమలులో ఉంటుంది. అంతరించి పోయే ప్రమాదమున్న గిరిజన తెగలు (పీవీటీజీ) ఉండే ఏజెన్సీల్లో రెండు ప్రసవాల నిబంధనకు మినహాయింపు. మహిళలు గర్భం దాల్చింది మొదలు ఎప్పటికప్పుడు వారి వివరాలను నమోదు చేసుకునేందుకు ఆశా వర్కర్ల సేవలకు కొరతే లేదు. సిజేరియన్లలో తెలంగాణ టాప్ (అప్పట్లో 90% సిజేరియన్లే) అనే అప్రతిష్ఠను తొలగించాలనే క్రమంలో ప్రభుత్వ ప్రయత్నాలు అన్నీఇన్నీ కావు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా నియంత్రణలోపంతో రాష్ట్రంలో సిజేరియన్లకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. వైద్య ఆరోగ్యశాఖ మే నెలకు సంబంధించిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 9 జిల్లాలో 70శాతానికి పైగా ప్రసవాలు సిజేరియన్ (సీ-సెక్షన్)లో జరుగుతున్నాయి. 15 జిల్లాల్లోని ప్రభుత్వాస్పత్రుల్లోనూ మొత్తం ప్రసవాల్లో 50శాతానికి పైగా వాటా సిజేరియన్లదే ఉండడం గమనార్హం. నిజానికి ప్రైవేటు ఆస్పత్రుల్లో 90 డెలివరీలు సీజేరియన్లే అని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ ప్రసవాల కోసం ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. 15 జిల్లాల్లోని ప్రభుత్వాస్పత్రుల్లోనూ 50శాతానికి పైగా ప్రసవాలు సిజేరియన్ ద్వారానే తున్నాయి. ఈ జాబితాలో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, రాజన్న-సిరిసిల్ల, జయశంకర్-భూపాలపల్లి, కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట, వరంగల్, జనగాం, భువనగిరి, నల్లగొండ, మహబూబాబాద్ జిల్లాలున్నాయి. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని సర్కారీ దవాఖానాల్లో 30-50ఈ మధ్య సీజేరియన్లు జరుగుతున్నాయని వైద్య ఆరోగ్యశాఖ నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వాస్పత్రుల్లో 30% లోపు సిజేరియన్లు జరుగుతున్న జిల్లాల జాబితాలో మేడ్చల్-మల్కాజిగిరి, ఆదిలాబాద్, కొమ్రంభీం-ఆసిఫాబాద్ జిల్లాలున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి తొమ్మిది జిల్లాల్లో ప్రతి వందలో 70 మందికి సీజేరియన్లు 9 జిల్లాల్లో జరుగుతున్నాయి. ఈ జాబితాలో నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న-సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్-భూపాలపల్లి, కరీంనగర్, హనుమకొండ, వరంగల్ జిల్లాలున్నాయి. కేసీఆర్ కిట్ వంటి పథకాలు, ప్రోత్సాహకాలు కొనసాగుతున్నా 16 జిల్లాల్లో 30-50 వరకు డెలివరీలు ఇప్పటికీ ప్రైవేటులో జరుగుతున్నట్లు ఆ రిపోర్టు స్పష్టం చేస్తోంది.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం టోకెన్ రహిత సర్వదర్శనం కోసం భక్తులు 31 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం 4.41 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. సోమవారం శ్రీవారిని79,087 మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి 35,640 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## బస్సుల్లో ఉచిత ప్రయాణం మాకొద్దు

మందుబాబుల విజ్ఞప్తి , మద్యం ధరలు తగ్గించండి

**కర్నాటక, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** కర్నాటకలో కొలువుదీరిన కాంగ్రెస్‌కు కొత్త సమస్య వచ్చి పడింది. ఎన్నికల వాగ్దానాల్ని అమలు చేసే పనిలో భాగంగా సిద్ధరామయ్య ప్రభుత్వం తన ఐదు హామీలలో ఒకదాన్ని ఆదివారంతో అమలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. దీంతో మగవాళ్లు ముఖ్యంగా మద్యం ప్రియుల నుంచి కొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది. కర్నాటకలో కొలువుదీరిన కాంగ్రెస్‌కు కొత్త సమస్య వచ్చి పడింది. ఎన్నికల వాగ్దానాల్ని అమలు చేసే పనిలో భాగంగా సిద్ధరామయ్య ప్రభుత్వం తన ఐదు హామీలలో ఒకదాన్ని ఆదివారంతో అమలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. దీంతో మగవాళ్లు ముఖ్యంగా మద్యం ప్రియుల నుంచి కొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు హామీలను అమలు చేయాలంటే ఏర్పడే నిధుల భారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వేరే రూపంలో పొందాలి. అందుకే సిద్ధరామయ్య ప్రభుత్వం మందు బాబులకు షాక్ ఇవ్వనుంది. మద్యం ధరలు పెంచుతూ ఎక్సైజ్‌శాఖ మద్యం ప్రియులకు తాగకుండానే నిషా ఎక్కే కబురు వినిపించింది. ఇకపై రాష్ట్రంలో బీరు ధర రూ.10. పెంచడం జరిగింది. వీటితో పాటు వివిధ బ్రాండ్ల హాట్ డ్రింక్స్ ధరలు కూడా పెంచేశారు. సర్కారు తీసుకున్న నిర్ణయంతో మందుబాబులు లబోదిబోమంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు హామీలను అమలు చేయాలంటే ఏర్పడే నిధుల భారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వేరే రూపంలో పొందాలి. అందుకే సిద్ధరామయ్య ప్రభుత్వం మందు బాబులకు షాక్ ఇవ్వనుంది. మద్యం ధరలు పెంచుతూ ఎక్సైజ్‌శాఖ మద్యం ప్రియులకు తాగకుండానే నిషా ఎక్కే కబురు వినిపించింది. ఇకపై రాష్ట్రంలో బీరు ధర రూ.10. పెంచడం జరిగింది. వీటితో పాటు వివిధ బ్రాండ్ల హాట్ డ్రింక్స్ ధరలు కూడా పెంచేశారు. సర్కారు తీసుకున్న నిర్ణయంతో మందుబాబులు లబోదిబోమంటున్నారు.

## రైలు ప్రమాదంలో మరణించిన 288 మందికి దశ దినకర్మ

ప్రపంచవ్యాప్తంగా ఔదార్యం చాటుకున్న బహనాగ గ్రామస్థులు

సామూహికంగా గుండు చేయించుకున్న గ్రామస్థులు

**ఒడిశా, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** ఒడిశాలో మూడు రైళ్లు ప్రమాదానికి గురై, 288 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు దాదాపు 1,000 మంది గాయపడటంతో ప్రపంచం తీవ్ర ఆందోళనకు గురైంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపినవారిలో వివిధ దేశాల అధినేతలు ఉన్నారు. బాధితులకు తమకు చేతనైనంత సాయం చేయడానికి స్థానికులు కూడా ముందుకు వచ్చారు. 288 మంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు దాదాపు 1,000 మంది గాయపడటంతో ప్రపంచం తీవ్ర ఆందోళనకు గురైంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపినవారిలో వివిధ దేశాల అధినేతలు ఉన్నారు. బాధితులకు తమకు చేతనైనంత సాయం చేయడానికి స్థానికులు కూడా ముందుకు వచ్చారు. కొందరు రక్తదానం చేయడం కోసం ఆసుపత్రుల వద్ద బారులు తీరారు. మరోవైపు హిందూ మత ఆచారాల ప్రకారం, మరణించిననాటి నుంచి పదో రోజు చాలా ముఖ్యమైనది. ఆ రోజు దశ దిన కర్మ చేస్తారు. దీనిని బహనాగ ప్రజలు కూడా పాటించి, ఈ ప్రమాద మృతులకు నివాళులర్పించారు. రైలు ప్రమాదంలో మరణించిన 288 మందికి దశ దిన కర్మ చేసే సందర్భంగా ఆదివారం బహనాగ గ్రామస్థులు సామూహికంగా గుండు చేయించుకున్నారు. మృతదేహాలను ఒక రోజు భద్రపరచిన ప్రభుత్వ నోడల్ హైస్కూల్ సమీపంలోని చెరువు వద్దకు గ్రామస్థులు చేరుకుని, శిరోముండనం చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఓ స్మారక కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. రిటైర్డ్ టీచర్ గయాధర్ రాజ్ మాట్లాడుతూ, ఈ ప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, కొందరి వివరాలు ఇంకా తెలియడం లేదని చెప్పారు. అటువంటి దురదృష్టవంతుల కోసం తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రమాదం జరిగిన కొద్ది నిమిషాలకే తాను అక్కడికి చేరుకున్నానని, తన కళ్ల ముందే చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, తాను చాలా మందిని కాపాడానని చెప్పారు. ప్రభుత్వం చెప్తున్నట్లుగా మరణించినవారు కేవలం 288 మంది మాత్రమే కాదని, ఇంకా ఎక్కువ మంది ఉండవచ్చునని చెప్పారు. వివరాలు తెలియని మృతదేహాలు చాలా ఉన్నాయన్నారు. అలాంటివారి ఆత్మ విముక్తి కోసం తాము ప్రార్థన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహక కమిటీ కన్వీనర్ శరత్ రాజ్ మాట్లాడుతూ, మృతుల ఆత్మ శాంతి కోసం తాము మూడు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ విభేదాలకు అతీతంగా తమ గ్రామస్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ప్రమాదం జరిగిన ఐదు నిమిషాల్లోనే అక్కడికి చేరుకుని బాధితులకు సహాయపడ్డామన్నారు. బాధితులకు 24 గంటలపాటు సేవలందించామన్నారు. గాయపడినవారిలో చాలా మంది తమ కళ్ల ముందే మరణించారన్నారు.

## రికార్డ్స్ ను ధ్వంసం చేసిన అధికారులపై కేసులు నమోదు చేసే విధానం

మాయం చేసినా.. ధ్వంసం చేసినా ఐదు సంవత్సారాల వరకు జైలు

సాక్ష్యాధారాలను లేకుండా చేస్తే శిక్ష తప్పదు

ప్రభుత్వ కార్యాలయాలనుండి చట్ట పరిధిలో సమచారం కోరిన సందర్భాలలో తమ లోపాలను, అక్రమాలను కప్పి పుచ్చు కోవడానికి కొందరు అధికారులు వారి కార్యాలయాలలోని రికార్డ్స్ ను మాయం చేయడం, ధ్వంసం చేయడం జరుగుతోంది. అలాంటి వారినీ చట్ట పరిధిలో జైలుకు పంపవచ్చు. పబ్లిక్ రికార్డ్స్ చట్టం, 1993 లోని సెక్షన్ 9 ప్రకారం చట్ట వ్యతిరేక పద్ధతిలో పబ్లిక్ రికార్డ్స్ ను మాయం చేసినా.. ధ్వంసం చేసినా ఐదు సంవత్సారాల వరకు జైలు శిక్ష లేదా 10 వేల వరకూ జరిమానా లేదా రెండూ కలిపి విధించే అవకాశం ఉంది.

- ప్రతి ప్రభుత్వ అధికారి రికార్డు / సమాచారం లేదని (కనిపించడం లేదని / లభ్యముగా లేదని / దొంగలించ బడినదని) చెప్పడం, పబ్లిక్ రికార్డు యాక్ట్ 1993 ప్రకారం నేరం.

సెక్షన్ 5(1) ప్రకారం ప్రతి ప్రభుత్వ అధికారి తన విధులను స్వీకరించే ముందుగా తనకు సంబంధించిన రికార్డులను స్వీకరించే ముందు ఖచ్చితంగా రికార్డులకు సంబంధించి అన్ని వివరాలను నమోదు చేయాలి.

కనిపించని రికార్డులను రికార్డు చేయాలి. అందుకు సంబంధించి నిర్వహించిన అన్ని చర్యల వివరాలను వ్రాత పూర్వకంగా నమోదు చేయాలి. కనిపించని రికార్డుల సంరక్షకునిపై సెక్షన్ 9 ప్రకారం 5 సం.ల జైలు శిక్ష లేదా రూ. 10,000 జరిమానా విధించవచ్చు లేదా రెండూ కూడా విధించవచ్చు. అవిధంగా కనిపించని శాశ్వత రికార్డు, సమాచార సంరక్షకునిపై క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి ఉంటుంది.

ఐపిసి సెక్షన్ 201 ప్రకారం రూ. 7 సం.ల నుండి జీవిత కాలం జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. సమాచార హక్కు చట్టం అమలు పూర్తిగా ఆ కార్యాలయము రికార్డుల నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి రికార్డుల నిర్వహణ చాలా ముఖ్యమైన అంశం.

### సాక్ష్యాధారాలను లేకుండా చేస్తే శిక్ష తప్పదు

ఇండియన్ పీనల్ కోడ్ 1860లోని సెక్షన్ 201 సాక్ష్యాధారాలను లేకుండా చేసినా లేదా ఆ నేరానికి సంబంధించి తప్పుడు సమాచారం ఇచ్చినా దానికి విధించు శిక్షను తెలియజేస్తుంది. ఐపీసీ సెక్షన్ 201 సాక్ష్యాధారాలను రూపుమాపడం లేకుండా చేయడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం మరియు దానికి శిక్ష ఒక నేరం జరిగినట్లు తెలిసి ఉండి కూడా చట్టప్రకారం నేరస్థునికి శిక్ష పడకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఆ నేరమునకు సంబంధించిన సాక్ష్యాధారాలను లేకుండా చేసినా లేదా రూపుమాపినా శిక్ష ఈ క్రిందివిధంగా ఉంటుంది.

- మరణశిక్ష విధింపదగిన నేరమునకు చెందిన సాక్ష్యాలను లేకుండా చేసినట్లయితే 7 సంవత్సరాల వరకు జైలుశిక్ష మరియు జరిమానా కూడా విధించవచ్చు.
- పది సంవత్సరాల జైలుశిక్ష గానీ లేదా యావజ్జీవ కారాగార శిక్ష గానీ విధింపదగిన నేరాలకు చెందిన సాక్ష్యములను లేకుండా చేసినచో మూడు సంవత్సరాల వరకు జైలుశిక్ష మరియు జరిమానా కూడా విధించవచ్చు.
- పది సంవత్సరాలలోపు శిక్ష విధింపదగిన నేరములకు చెందిన సాక్ష్యములను లేకుండా చేసినచో సదరు నేరమునకు చట్టంలో నిర్ధేశింపబడిన గరిష్ఠ శిక్షలో నాలుగవ వంతు జైలుశిక్ష గానీ జరిమానా గానీ లేదా రెండూ విధించవచ్చు.
- అంతేకాకుండా ఒక నేరము జరిగిందని తెలిసి కూడా నేరస్థునికి శిక్ష పడకుండా అతనిని రక్షించాలనే సంకల్పంతో అధికారులకు బుద్ధిపూర్వకంగా అబద్ధపు సమాచారం అందజేసినా పైన వివరించిన విధంగానే శిక్ష విధింపబడుతుంది.

**ఉదాహరణ:** A అనే వ్యక్తిని B హత్య చేశాడనే విషయం C కి తెలుసు, అయినా B కి శిక్ష పడకుండా రక్షించాలనే ఉద్దేశ్యంతో A యొక్క మృతదేహాన్ని ఎవరికీ కనపడకుండా దాచిపెట్టె ప్రయత్నంలో B కి C సహకరించాడు. హత్య అనేది మరణశిక్ష విధింపదగిన నేరం కాబట్టి, ఇందులో సాక్ష్యాధారాలను లేకుండా చేసి, B ని శిక్ష నుంచి తప్పించినందుకు C కి 7 సంవత్సరాల జైలుశిక్ష విధించవచ్చు.

### చీటింగ్ (వంచన/మోసం)కి శిక్ష

ఇండియన్ పీనల్ కోడ్ ఐపీసీ 415 చీటింగ్ గురించి 417, 419, 420 చీటింగ్ కి శిక్ష గురించి తెలియజేస్తుంది. ఐపీసీ 415 - ఒక వ్యక్తి మరొక వ్యక్తిని దురుద్దేశ్యపూర్వకంగా వంచించి, వంచింపబడిన వ్యక్తి మరొక వ్యక్తికి ఏదైనా ఆస్థిని ఇచ్చివేయునట్లుగా ప్రేరేపించినట్లయితే అది వంచన లేదా మోసం అవుతుంది. అదేవిధంగా వంచనకు గురైన వ్యక్తి ఆ వంచన ప్రభావంతో ఏదైనా ఆస్థి మరొక వ్యక్తి వద్దనే ఉంచేటందుకు అంగీకరించినా అది వంచన అవుతుంది. అదేవిధంగా సాధారణ పరిస్థితుల్లో ఒక వ్యక్తి చేయదగిన పనిని వంచన ప్రభావంతో చేయకుండా ఉండేటట్లుగా ప్రేరేపించినా లేక చేయదగని పనిని వంచన ప్రభావంతో చేసేలా ప్రేరేపించినా అది వంచన అవుతుంది. అటువంటి చర్యల వలన వంచనకు గురైన వ్యక్తి యొక్క గౌరవ మర్యాదలకు గానీ లేదా ఆస్థికి గానీ నష్టం లేదా ప్రమాదం జరిగి ఉండాలి. లేదా మానసిక లేదా శారీరక హాని లేదా ప్రమాదం జరిగి ఉండాలి లేదా మానసిక లేదా శారీరక హాని లేదా ప్రమాదం జరిగి ఉండాలి లేదా నష్టం జరుగుటకు అవకాశం కలిగి ఉండాలి. ఆ విధంగా ఒక వ్యక్తిని చీటింగ్ చేసిన వ్యక్తిని చీటర్ అనవచ్చు. వివరణ దుర్బుద్ధితో కొన్ని వాస్తవాలను దాచి ఉంచడం కూడా ఈ సెక్షన్ పరిధిలో చీటింగ్ అవుతుంది. ఐపీసీ 417 - చీటింగ్ కి పాల్పడిన వంచకులకు 1 సంవత్సరం జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

- ఐపీసీ 419 ఒక వ్యక్తి మరొక వ్యక్తిలా నటిస్తూ బుద్ధి పూర్వకంగా మోసం చేస్తే 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
- ఐపీసీ 420 ఒక వ్యక్తి మరొక వ్యక్తిని చీటింగ్ చేస్తే తద్వారా ఆ చీటింగ్ కి గురైన వ్యక్తి యొక్క ఏదైనా ఆస్థి బదలాయింపు చేసేలా చేసినా లేదా చేసినట్లు సృష్టించినా లేదా ధ్వంసం చేసినా ఆ చీటింగ్ చేసిన వ్యక్తికి 7 సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు.

ఐపీసీ 420 అనేది కాగ్నిజబుల్ మరియు నాన్-బెయిలబుల్ నేరాన్ని తెలియజేస్తుంది.

## కేయు పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

మొదటి రోజు 66 మంది డిబార్




**హన్మకొండ కేయు, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** జూన్ 13వ తేదీ నుంచి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలో మొత్తం 66 మంది డిబార్ అయినట్టు వీటిలో ఏకశిలా డిగ్రీ కాలేజీ జనగాంలో ఒక్కరు, ప్రత్భియా డిగ్రీ కాలేజీ చెరియాల్ లో ఒక్కరు, ఎబివి డిగ్రీ కాలేజీ జనగాంలో ఒక్కరు, వివేకానంద డిగ్రీ కాలేజీ ఇచ్చోడ లో 57 మంది, చత్రపతి డిగ్రీ కాలేజీ ఇచ్చోడలో ఆరుగురు ఉన్నట్టు వారు తెలిపారు.

## మినీ టెక్స్ టైల్ పార్కు శంకుస్థాపనకు తేదీ కూడా ఖరారు

ఈనెల 17న చేయనున్న మంత్రి కేటీఆర్

టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగావకాశాలు

**హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మినీ టెక్స్టైల్ పార్క్ శంకుస్థాపనకు తేదీ ఖరారు అయిందని, ఈనెల 17వ తేదీన మంత్రి కేటీ రామారావు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, చేనేత కార్మికులు అధికంగా ఉన్న కొడకండ్ల చుట్టుముట్టు ప్రాంతాల వారికి ఉపాధి కల్పించే విధంగా కొడకండ్లలో సిరిసిల్ల తరహాలో టెక్స్టైల్ పార్క్ ని ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించామన్నారు. కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కుకు శంకుస్థాపన సీఎం చంద్రశేఖర్ రావు, మంత్రి కేటీఆర్ ల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వారు అందుకు అవసరమైన అనుమతులు ఇచ్చారని, తదనుగుణంగా కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కుకు సరిపడా స్థలాన్ని సేకరించడం జరిగిందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. అట్టి స్థలంలో సిరిసిల్ల మోడల్ లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి ఇక్కడి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని సంకల్పించారు. ఇప్పుడు కొడకండ్ల మినీ టెక్స్ టైల్ పార్కు శంకుస్థాపనకు తేదీ కూడా ఖరారు కావడంతో తదనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

### సచివాలయంలో ఉన్నతాధికారులతో ఎర్రబెల్లి సమీక్ష

కొడకండ్ల లో మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో ఇక్కడి ప్రజల కష్టాలు తీరనున్నాయన్నారు మంత్రి ఎర్రబెల్లి. వలస వెళ్లే ఇక్కడి ప్రాంతాల ప్రజలు తిరిగివచ్చే అవకాశం ఉందని, వేలాది మందికి ఉపాధి దొరికే అవకాశం కూడా ఉందని. కొడకండ్ల ప్రాంత అభివృద్ధితో పాటు ఇక్కడి చేనేత కార్మికులకే కాక, చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఇతర వర్గాల ప్రజలకు కూడా ఉపాధి లభిస్తుందన్నారు మంత్రి ఎర్రబెల్లి. మినీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో కొడకండ్ల రూపు రేఖలు మారరున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగావకాశాలు ఇదిలా ఉండగా వరంగల్ మెగా టెక్స్టైల్ పార్కులో పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలను వచ్చే ఆగస్టు నెల నుంచి కల్పించనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ మేరకు హైదరాబాదులో జరిగిన సమీక్ష సమావేశంలో వరంగల్ మెగా టెక్స్టైల్ పార్కు కు చెందిన పలువురు ప్రతినిధులతో చర్చించామని మంత్రి తెలిపారు. ప్రయోగాత్మకంగా పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో 3 వేల మంది మహిళలకు కుట్టులో శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి ఉచితంగా కుట్టు మిషన్ల ను పంపిణీ కూడా చేసినట్లు మంత్రి తెలిపారు.

**మహిళలకు చేయూత :** ఇప్పటికే మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు నెల నుంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. కాగా, కుట్టు శిక్షణ ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగనున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, టెక్స్టైల్స్ కమిషనర్ బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ మెహర్, యంగ్ ఇండియా, కిటెక్స్ కంపెనీల ప్రతినిధులు, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## గౌరెల్లి కొత్తగూడెం రోడ్డు నిర్మాణంలో భూములు, ఇండ్లు

- కోల్పోతున్న లోతుకుంట బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**వలిగొండ, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

గౌరెల్లి-కొత్తగూడెం రోడ్డు నిర్మాణంలో ఇండ్లు భూములు కోల్పోతున్న నిరుపేదలైన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. ఈరోజు భాధితులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ గణేష్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రోడ్డు నిర్మాణంలో నిరుపేదలైన కుటుంబాల చెందిన వారి ఇండ్లు కోల్పోతున్నారని దీంతో వారికి నిలువ నీడ లేకుండా పోతుందని మరొకవైపు వారు సాగు చేసుకునే వ్యవసాయ భూములు కోల్పోతున్నారని అన్నారు. భూములు కోల్పోయే బాధితులకు బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం మూడు రేట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం ఖర్చు చేసిన రేటును తక్షణమే చెల్లించాలని, వారికి ఉపాధి కోల్పోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే వారికి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. వీరికి తగు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే వారి యొక్క స్థలాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల టెండూల్కర్, బాధితులు పాక పద్మ, పాక సత్తయ్య, పాక శ్రీశైలం, పాక శ్రీనివాస్, అనిత బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ కాజ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**వలిగొండ, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో స్ట్రీట్ కాజ్ ( ఎన్జీవో -నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్) ఎం.వి.ఎస్.ఆర్. ప్రెసిడెంట్ పలుసం చందు ప్రకాష్ గౌడ్ తండ్రి పల్సం సతీష్ గౌడ్ మాజీ ఎంపిటిసి తన బృందంతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ యొక్క స్ట్రీట్ కాజ్ అనే సంస్థ ఎంతో మంది పేద వారికి, వృద్ధులకి, అనాధ శరణాలయానికి ప్రభుత్వ పాఠశాల కి వారికి తోచినంత సహాయం అందజేస్తున్నారు. అదే విధంగా వారు పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ కోసం 3 ప్రాథమిక పాఠశాల కోసం ఒక హెడ్మాస్టర్ టేబుల్, కొన్ని కుర్చీలు మరియు పిల్లల కోసం ఆట వస్తువులు ఇచ్చారు. మొత్తం 30 వేల రూపాయలను అందజేశారు. పాఠశాల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేసినారు. ఈ గ్రామంలో పాఠశాల కోసం పెద్దలు యువత చేస్తున్న సహాయం మరెక్కడ ఉండకపోవచ్చు ఎవరికి వీలైన సహాయం వారు చేయడం వలన పాఠశాల అన్ని పాఠశాలల కన్నా మెరుగ్గా ఉండడం మంచి పేరు రావడం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు చేయడానికి ముందుకు రావాలని గ్రామ పెద్దలు పాఠశాల యజమాన్యం మనస్ఫూర్తిగా కోరుకుంటూ, స్ట్రీట్ కాజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**మక్తల్, జూన్ 13 (తీన్మార్ న్యూస్):**

కృష్ణ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కారాదని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ శివప్ప, ఆర్ ఐ మదన్ మన్మోహన్, అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రోడ్లకు కనిపించని హరితహారం కంపచెట్లే ఎక్కువ



- పల్లె రోడ్లకు ఇరువైపులా కనిపించని పచ్చదనం
- పుడమికి ఊపిరి ప్రకృతికి సంజీవని హరితహారం ఎక్కడ
- అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- 8 ఏళ్లుగా ఎక్కడ నాటారో తెలియని వైనం
- అధికారుల తీరుపై పల్లె ప్రజలు మండిపాటు
- ఇదేం పల్లె రోడ్లు...? కనిపించని పచ్చదనం!
- హరితహారం మొక్కంటే.. 'లెక్క'లేదా..!
- కాగితాలలో లెక్కలు హరితహారం మొక్కలు కనిపించవు
- మదనాపురం బిజెపి అధ్యక్షులు కృష్ణ

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

పల్లెలను పట్టణాలను పచ్చని తోరణాలుగా మార్చేందుకు హరితహారం మొక్కలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాగితాలలో లెక్కలు పల్లెలలో కంపచెట్లు పిచ్చి మొక్కలు 8 ఏళ్లుగా రోడ్డుకిరువైపులా కొంప చెట్లు దర్శనమిస్తున్నాయని మదనాపురం బిజెపి అధ్యక్షులు కృష్ణ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం, గోవిందాహాళీ గ్రామం నుంచి దంతనూరు గ్రామము వరకు ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన బీటీ రోడ్డు పిచ్చి మొక్కలు, కంప ముళ్లపొదలను మంగళవారంనాడు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్తు సంక్షేమ దృష్ట్యా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచిస్తోంది. కానీ ఏం లాభం పల్లెలకు వస్తే ఆ పరిస్థితి తారుమారు అవుతోందని అన్నారు. లక్ష్యాన్ని మించి మొక్కలు నాటినట్లు రికార్డుల్లో కానీ ఎక్కడ చూసినా మొక్కలు కనిపించడం లేదని ఆరోపించారు. అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయని అన్నారు. రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలే హరితహారం కనిపించవని, హరితహారం ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక హరిత పచ్చదనం కనిపించడం లేదని అన్నారు. గోవిందాహాళీ గ్రామం నుంచి దంతనూరు గ్రామము వరకు ఎనిమిదేళ్ల క్రితం బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ కు సకాలంలో బిల్లులు రాకపోవడంతో అసంపూర్తిగా నిర్మాణం చేపట్టి వదిలేశాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని రెండు గ్రామాల ప్రజలకు కోరుతున్నారని సూచించారు.

## ఉగ్రవాదుల్లా అన్నదాతలను కోర్టుకు తీసుకొచ్చిన పోలీసులు

- తెలంగాణ సర్కారు దుశ్చర్య
- సర్కారును నిలదీస్తే సంకెళ్లా
- రైతు రాజ్యమంటే.. బేడీలు వేయడమా...?
- రైతుకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న
- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

న్యాయం కోసం పోరాటం చేస్తున్న రైతుల చేతులకు బేడీలు వెయ్యడం సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ఇది న్యాయమా అని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ప్రశ్నించారు. రాయగిరి త్రిబుల్ ఆర్ భూములకు సంబంధించిన పోరాటంలో రిమాండ్ కు వెళ్లిన రైతులను భువనగిరి కోర్టుకు చేతులకు బేడీలు వేసి తీసుకువచ్చిన ఘటనపై ఆమె స్పందించారు. భూ సేకరణ పేరుతో బలహీన వర్గాల ప్రజల భూములను బలవంతంగా లాక్కోవడం, వాటి పక్కనే ప్రభుత్వ భూములు ఉన్నా కూడా వాటిని పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కేవలం ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులను తమ తరతరాల నుండి వస్తున్న భూములను లాక్కోవడంతో తీవ్ర బాధకు గురైన రైతులు శాంతియుతంగా ధర్నా చేస్తున్న క్రమంలో వారిని అరెస్టు చేసి జైలుకు తరలించడం బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఆ రైతులకు భువనగిరి జైలుకు తరలించే క్రమంలో వారి చేతులకు బేడీలు వేసి తీసుకురావడం అత్యంత ఘోరమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న రైతు చేతికి సంకెళ్లు వేయించడం సీఎం కేసీఆర్ సర్కారుకు తగదని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ఎంతో చేస్తున్న అని గొప్పలు చెప్పుకునే సీఎం కేసీఆర్ ఇలాంటి చర్యలకు పాల్పడడం ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు,రైతులకు బేడీలు వేసిన సంబంధిత పోలీస్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



## దయాకర్ రెడ్డి అంతిమయాత్రలో చంద్రబాబు



- పాడె మోసిన టిడిపి అధినేత
- ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, అమరచింత నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరైయ్యారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. దయాకర్ రెడ్డి తనయుడు సిద్దార్థ్ రెడ్డిని చంద్రబాబు నాయుడు ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే సీతమ్మను ఓదార్చారు. ఆయన పాడె మోసి కడసారి వీడ్కోలు పలికారు.


## వాకిటి రామ్‌రెడ్డిని సన్మానించిన కలెక్టర్ పమేలా సత్పతి



**వలిగొండ, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన అభినవ కవి చేయూత ఫౌండేషన్ అదినేత, ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షుడు వాకిటి రామ్ రెడ్డిని తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సాహితీ దినోత్సవం సందర్భముగా కలెక్టర్ కార్యాలయములో జిల్లా రచయితల సంఘం అద్యక్షులు పొరెడ్డి రంగయ్య ఆధ్వర్యంలొ నిర్వహించిన కవిసమ్మేళణంలో పాల్గొని, ప్రగతి తెలంగాణ ప్రజా నీరాజన అనే శీర్షికపై తన గాత్రంతో కవితను వినిపించి రసజ్ఞులచే ప్రశంసలు పొంది, కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఘన సత్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమములొ అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీ లక్ష్మి రెడ్డి, అభినవ పోతన కూరెళ్ల విటలాచార్య, గ్రంథాలయ చెర్మన్ జడల అమరేందర్, రైతుబంధు అద్యక్షులు కొలుపుల అమరెందర్, కార్యాలయ సిబ్బంధి కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా సాహితీ వేత్తలు, కుటుంబ సబ్యులు, బంధుమిత్రులు వాకిటి రామ్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## కొత్తకోట దయాకర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం



**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

మక్తల్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ కార్యదర్శి కొత్తకోట దయాకర్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. 1958 ఆగస్టు 18న నర్వ మండలం పర్కాపూర్ గ్రామంలో జన్మించిన దయాకర్ రెడ్డి డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరి 1989లో అమరచింత అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 1994, 1999 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలోను దయాకర్ రెడ్డి ఇదే నియోజకవర్గం నుండి గెలిచారు. 2004లో జరిగిన ఎన్నికలలో ఆయన ఓటమిపాలు అయ్యారు. 2009 లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆయన మక్తల్ నుండి పోటీ చేసి గెలుపొందారు. అదే సమయంలో ఆయన సతీమణి సీతా దయాకర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. దేశంలో భార్యాభర్తలు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో సీతా దయాకర్ రెడ్డి దంపతులు నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తరువాత 2014, 2018 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో పోటీ చేసి ఆయన ఓటమిపాలు అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రాజకీయంగా పలు అవకాశాలు వచ్చినప్పటికీ టిడిపి లోనే ఆయన కొనసాగారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఆయన క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డారు. రానున్న ఎన్నికలలో తగిన నిర్ణయం తీసుకొని ఏదైనా ప్రధాన రాజకీయ పార్టీలలో చేరాలని ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఆయన ఆరోగ్యం మరింత విషమించింది. గత కొన్ని నెలలుగా వైద్య సేవలు పొందుతున్నప్పటికిని ప్రయోజనం లేకపోయింది. ఆయన మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. దయాకర్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దయాకర్ రెడ్డి మృతికి ప్రముఖుల సంతాపం టీడీపీ సీనియర్ నాయకులు, మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు ముగిసింది.

## ఎస్పీ బాలు పురస్కారాన్ని అందుకున్న రాజాపేట వాసి కొత్తకొండ భాస్కర్

- మల్లెల కల్చరల్ అసోసియేషన్" వారిచే ప్రధానం
- పలువురి ప్రశంసలు, అభినందనలు

**రాజాపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్):**

ప్రముఖ గాయకులు ఎస్పి బాలసుబ్రమణ్యం 77 వ, జన్మదినం సందర్భంగా "మల్లెల కల్చరల్ అసోసియేషన్" వారు అత్యంత ప్రతిష్టాత్మకమైన బాలు పురస్కారన్ని 2023 సంవత్సరానికి రాజాపేటకు చెందిన కొత్తకొండ భాస్కర్ ను ఎంపిక చేసి అందించారు. సోమవారం రాత్రి ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త, గాయకులు ఓలేటి పార్వతీశం చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ లోని ప్రముఖ గాయకులందరు పాల్గొని సంగీత విభావరి నిర్వహించారు. అతిధులు మాట్లాడుతు ఈ అవార్డు కు భాస్కర్ కొత్తకొండ సరియైన అర్హుడు అని అభిప్రాయం తెలిపారు. కిరీటం ధరింపజేసి శాలువా, ప్రశంసా పత్రం, పూలమాలలతో సత్కరించి కొత్తకొండ భాస్కర్ ను పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందించారు. రాజాపేటకు చెందిన కొత్తకొండ భాస్కర్ అవార్డు అందుకోవడం తమ గ్రామానికే కాకుండా మండలానికి, యాదాద్రి భువనగిరి జిల్లాకే గర్వకారణమని రాజపేటలోని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసేసారు. భాస్కర్ ను ప్రత్యేకంగా వాట్సాప్ మెసేజ్ ల ద్వారా అనేక మంది అభినందనలు తెలిపారు.



# రైతులకు సంకెళ్లు..

## ఇదేనా సర్కారు తీరూ



- కేసీఆర్ సర్కార్ పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం
- రీజనల్ రింగ్ రోడ్డు కోసం కొన్ని మాసాలుగా భూములు తీసుకుంటున్నారు
- భూసేకరణ పేరుతో బలహీన వర్గాలు, హరిజన, దళితుల భూములను బలవంతంగా తీసుకుంటున్నారు
- గవర్నమెంట్ భూములు తీసుకోకుండా...రైతుల దగ్గర ఉన్న ఎకరం, రెండు ఎకరాల భూమిని గుంజుకుంటున్నారు
- తాతముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో
- భువనగిరి, రాయగిరి, ఇంకా మిగిలిన గ్రామాల రైతులు పోరాటం చేస్తున్నారు
- శాంతియుతంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు
- అయినా, కొందర్ని అరెస్ట్ చేశారు. జైలుకు పంపారు
- భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది
- అయితే.. కోర్టుకు తీసుకొచ్చే క్రమంలో రాయగిరి రైతులకు బేడీలు వేశారు. ఇది చూసి కళ్లలో నీళ్లు తిరిగాయి
- భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా బరువెక్కిన గుండెతో మాట్లాడుతున్నా
- ఇది మంచి పద్దతి కాదు..
- రైతుల కోసం అంత చేస్తా.. ఇంత చేస్తున్నా అని చెప్పుకుంటున్న కేసీఆర్ దీనిపై ఏం సమాధానం చెప్తారు
- రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- దీనికి సంబంధించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా
- కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి
- ప్రభుత్వ భూమి ఉంచుకుని.. రైతుల నుంచి భూమి లాక్కోవడం కరెక్ట్ కాదు
- అన్నదాతలకు సంకెళ్లు వేయడం రాష్ట్ర రైతాంగాన్ని అవమానించడమే
- అన్నం పెట్టే రైతులకే సంకెళ్లు వేయడాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా తీవ్రంగా ఖండిస్తున్నా
- రాయగిరి ట్రిబుల్ ఆర్ రైతులకు సంకెళ్లు వేయడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనం

భువనగిరి జిల్లా బ్యూరో (తీన్మార్ న్యూస్)





## యాదాద్రిలో రెండు దుకాణాలపై కేసులు నమోదు

- కేసు నమోదు చేస్తున్న తూనికల కొలతల శాఖ అధికారి




**యాదగిరిగుట్ట, జూన్ 13(తీన్మార్ న్యూస్):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రం యాదాద్రిలో రెండు దుకాణాలపై తూనికలు కొలతలు శాఖ అధికారి మంగళవారం కేసు నమోదు చేశారు. భక్తుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేటుకు వాటర్ బాటిల్ లను అమ్ముతున్నారనే విషయంపై తూనికలు కొలతలు శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఎన్.సంజయ్ కృష్ణ విచారణ చేసి ఐదు రూపాయలు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెండు వాటర్ బాటిల్ల కాటన్ లను సీజ్ చేశారు.

## బాసర ట్రిపుల్ఐటి విద్యార్థి అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించాలి

- నారయణ కార్పొరేట్ కళాశాల లో హస్టల్ భవనం పై నుండి పడి మృతి చెందిన ఘటనపై యాజమాన్యం పై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ డిమాండ్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):** బాసర ట్రిపుల్ ఐటిలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపికా అడ్మినిస్ట్రేషన్ భవనం బాత్రూమ్ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ట్రిపుల్ ఐటీ లో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని సరైన సౌకర్యాలు కల్పించలేదు. బాత్రూం లో జారిపడి మృతిచెందిందా అనే కోణంలో అనుమానం ఉందని ఈ మృతిపై సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. బాచుపల్లి కార్పొరేట్ నారయణ జూనియర్ కళాశాలలో హస్టల్స్ భవనంపై నుండి పడి వంశిక అనే మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని క్రిందపడి చనిపోయింది. పూర్తిస్థాయిలో తరగతులు బలవంతంగా నడుపుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగా విద్యార్థిని చనిపోయింది. తక్షణమే విచారణ జరిపించి, యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి భారీ చేరికలు



**భువనగిరి టౌన్, జూన్ 13(తీన్మార్ న్యూస్):** పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలైన తుక్కపూర్, నాగిరెడ్డిపల్లి, ఎంబావి, మరియు బీబీనగర్ మండలం రావి పహాడ్ చెందిన 150 మంది యువకులు కాంగ్రెస్, బిజెపి నుండి బీఆర్ఎస్ భువనగిరి మండల నాయకులు జడల యషీల్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు మరియు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పైళ్లా శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ మండల నాయకులు జడల యాషిల్ గౌడ్, నాగిరెడ్డిపల్లి జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, తుక్కాపురం సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, సూరేపల్లి రమేష్, పుట్ట వీరేష్, నల్లమాసా సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, జనగాం మహేష్, రావిపహాడ్ సర్పంచ్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్ర బాబు, జనరల్ సెక్రెటరీ పోల ప్రవీణ్ గౌడ్, చేరిన వారిలో రాసాల లింగస్వామి, రాసాల కృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్, వంశీ, నరేష్ అశోక్, సురేష్, నరేష్, సురేష్ పరమేష్, మహేష్, శివమణి, మధు, కుమార్, శివ, సాయిలు, నవీన్, నరేష్, ముతేష్, భాను, కోటేష్, మధు, నితిన్, గణేష్, జమాల్, సమీర్, అబ్బాస్, హుస్సేన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వడాయిగూడెంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం




**ఆలేరు, జూన్ 13(తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18 వ, తేదీన సాయంత్రం 5.00 గంటలకు ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ తెలిపారు. వడాయిగూడెం కమాన్ నుండి డప్పుల చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా బయలుదేరి కొత్త కాలనీలో ఎస్డిఎఫ్ నిధులు 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అక్కడే వడాయిగూడెం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ ఇంట్లో ఎమ్మెల్యే మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులకు టీ బ్రేకు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ పనులకు శంకుస్థాపన చేశారు. వడాయిగూడెం చెరువు కట్ట అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, శ్మశానవాటికలో పరమ శివుని విగ్రహం, గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం జరుగుతుందని సర్పంచ్ చెప్పారు. అనంతరం సాయంత్రం 7.00 గంటలకు గ్రామ బొడ్రాయి సెంటర్లో సభ ఏర్పాటు, తదుపరి గ్రామ ప్రజలందరికీ అక్కడే భోజనాలు ఏర్పాటు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి మనీష్ గౌడ్ కోరారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత





**రాజపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్):** రాజాపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో మరణించిన రాంగళ్ళ చంద్రయ్య, రాంగళ్ళ మల్లమ్మ ల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్, నరేష్ గౌడ్ లు పరామర్శించి 50 కేజీల చొప్పున 100 కిలోల బియ్యం మంగళ వారం తన వంతు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మధు, ప్రభాకర్, ఉపేందర్, కరుణాకర్, చింటూ, శివ, సమ్మయ్య, బిక్షపతి, లక్ష్మణ్, జాంగిర్, రవి, అవినాష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విత్తనాల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ

- రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా స్క్వార్డు బృందం

**రాజపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్):** రాజపేట మండలంలో విత్తనాల డీలర్ల షాపులను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా స్క్వార్డు బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. జిల్లా సహాయ సంచాలకులు దేవ్ సింగ్, యాదగిరిగుట్ట వ్యవసాయాధికారి రాజేష్ బృందం రికార్డులను పరిశీలించి సరిగా రికార్డులను నిర్వహించాలని చెప్పారు. ప్యాకింగ్ ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వీరి వెంట యాదగిరిగుట్ట వ్యవసాయాధికారి తదితరులు ఉన్నారు.



# యాదవులు కుల వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు

● కోరే రవి యాదవ్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రేసి డెంట్

ములుగు, జూన్ 13 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా ములుగు మండలం పొట్లాపూర్ లో యాదవుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎక్కువ శాతం కుల వృత్తి నే నమ్ముకొని గొర్రెల కాపరులుగా జీవనం గడుపుతున్నారు. మన ముఖ్యమంత్రి కేసీఅర్ యాదవులను అభివృద్ధి చేయాలి అని గొర్రెల పెంపకం ద్వారా సమాజానికి మేలు రకమైన మాంసా హారాన్ని అందించవచ్చు నని భావించారు. పాలు పెరుగు మాంసముతో పాటు గొర్రె నుండి వచ్చే ఉన్ని ద్వారా వెచ్చని రగ్గులు గొంగళి అందించి చలి బారినుండి కాపాడవచ్చు నని తలంచి గొర్రెల పంపిణీ నీ యాదవులకు ఏర్పాటు చేశారు కానీ మొదట ఇచ్చిన గొర్రెల పథకంలో అధికారుల కాసుల కక్కుర్తి యాదవులకు శాపంగా మారింది. మొదటి విడుత ఇచ్చిన గొర్రెలు ఆంధ్ర రాష్ట్రం నుండి తెప్పించి ఇచ్చారు. యాదవుల అమాయ కత్వాన్ని ఆసరా చేసుకున్న అధికారులు నాసి రకం గొర్రెలు ఇవ్వడం వలన యాదవులు పూర్తిగా మోసానికి గురైనారు. నాసి రకం గొర్రెలు ఇక్కడి వాతావరణానికి తట్టు కొలేక ఎక్కువ మొత్తంలో మృతి చెందినవి అప్పటి అధికారుల చైర్మన్ కాసుల కక్కుర్తి యాదవులకు ప్రాణ సంకటం గా మారినది దరిమిలా గొర్రెల పూర్తిగా నష్టపోయి అప్పుల పాలైనరు గొర్రెల పథకం విఫలమైంది గొర్రెలకు ఇన్సూరెన్స్ కూడా ఇవ్వలేదు ఇప్పుడు గొల్ల కురుమలు ప్రభుత్వాన్ని కోరే దేమంటే తెలంగాణ ప్రభుత్వం బిసి లైన వృత్తిదారులకు నగదు పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు గొల్ల కురుమలు కూడా వృత్తి దారులే కావున బిసిల నగదు పథకం లో యాదవులను చేర్చి ఆదుకోవాలని కోరే రవి యాదవ్ డిమాండ్ చేశారు అలా ప్రభుత్వం గొల్ల కురుమలను అదు కున్నట్లైతే మారో మారు బి అర్ ఎస్ పార్టీ కి గొల్ల కురుమలు ఓట్లు వేసి గెలపించ గలమని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ తెలంగాణ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నె బోయిన సమ్మయ్య యాదవ్ ఎల్పుల బుచ్చయ్య యాదవ్ మధు యాదవ్ రమేష్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు.



## మాంటిస్సోరి స్కూల్ పై చర్యకు కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్

రాజాపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుల నగేష్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది మంటిసోరి స్కూల్లో జరుగుతున్న నిబంధనలకు విరుద్ధ చర్యలను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దీంతో విద్యార్థులు, పేరెంట్స్ అనేక ఇబ్బందులు పడుతూ నష్టాలు పొందారన్నారు. వసతులు, విద్యాబోధన విషయంలో ఎలాంటి శ్రద్ధ చూపకుండా కేవలం డబ్బుల కోసమే పాఠశాలను యాజమాన్యం కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. అడ్డగోలు ఫీజుల పెంపు, అనుమతి లేకుండా లీడ్ విద్యా విధానం చేస్తున్నారని, పేరెంట్స్ సమావేశాలు నిర్వహించకుండా నిబంధనలకు విరుద్ధమైన తీర్మానాల అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 12 సంవత్సరాల పాటు జూనియర్ అసిస్టెంట్

● రాజపేటలో పనిచేసిన అంకూరి విజయ్

రాజాపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్):



రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో 12 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ విధులను అంకూరి విజయ్ కుమార్ చక్కగా నిర్వర్తిస్తూ వస్తున్నారు. మంగళవారం నాటికి 12 సంవత్సరాలు సర్వీసు రాజపేటలో ఒకే చోట పనిచేసిన ఘనత అతనికే దక్కింది. ఈ కాలంలో నాలుగు ఉత్తమ అవార్డులను కూడా ఆయనను వరించాయి. ప్రమోషన్ లిస్టులో ఉన్న తాను ఎలాంటి అవకాశాలు వచ్చిన రాజపేట లోనే కొనసాగుతానని ఆయన సంతోషంగా వ్యక్తం చేశారు. తన 12 సంవత్సరాల ఏకకాల విధులలో ఎంపీడీవోలు అందరూ అభిమానించే వారిని తోటి సీనియర్, జూనియర్ ఉద్యోగులు కూడా తమకు ఎంతో సహకారంగా ఉండే వారిని అన్ని పార్టీల నాయకులు ప్రతినిధులు కూడా సేవలను వినియోగించుకున్నారని ప్రత్యేకంగా అభినందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మారుమూల మండలం రాజాపేట లో 12 సంవత్సరాలు చక్కగా విధులు నిర్వర్తించి కొనసాగుతున్న అంకూరి విజయ్ కుమార్ ను జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.

## దశదినకర్మలో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట టౌన్, జూన్ 13(తీన్మార్ న్యూస్):

పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త సింగరకొండ సురేందర్ సతీమణి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని మమతా బ్లాంకెట్ దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొని రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సింగిరి కొండ రవీందర్, సింగిరికొండ సుకుమార్, సింగిరీ కొండ ప్రదీప్ బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, తోట శ్యాంప్రసాద్, మొరిశెట్టి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, మీలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



అడ్డగూడూరు, జూన్ 13(తీన్మార్ న్యూస్):

అడ్డగూడూరు మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు అడ్డగూడూరు మండల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ లింగయ్య యాదవ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, అనేక ఉన్నత పదవులు పొంది యాదవులకు, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంటిపల్లి సతీష్ యాదవ్, పాక సింహాద్రి యాదవ్, కడారి సైదులు, లోడంగి మల్లేష్, మార్తా నరేష్, లొడంగి వెంకన్న, లక్ష్మణాచారి, వేణు, నరేష్, అనిల్, నవీన్,సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం కోసం కష్టపడే ప్రభుత్వాన్ని దీవించండి



● ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, జూన్ 13 (తీన్మార్ న్యూస్):

పేదలకోసం కష్టపడే సీఎం కేసీఆర్ ను మరోసారి మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుదవారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలు సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం టీవీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సాధికారత దినోత్సవం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్లో లైట్లు ఫ్యాన్లు కరెంటు ఏర్పాటు చేయాలిని అధికారులకు సూచించారు. నియోజవర్గంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఇంకొక పది రోజుల్లో చిన్నపిల్లలకి ప్లేట్స్ పంపిణీ చేస్తామనీ అన్నారు. 2014 కంటే ముందు నుండే ఉన్న అంగన్వాడీ టీచర్లు అప్పటికి ఇప్పటికి ఉన్న తేడాను మీరు ఆలోచించాలని, మనసున్న ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ , గ్రామాలలో మీరందరూ మంచి సేవ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. మీరు అడగకుండానే కెసిఆర్ అన్ని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా వేణు, భానోత్ శ్రీనివాస్ నాయక్, బెల్లం వేణు మహిళ అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పై నిలదీయాలి

● డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

హనుమకొండ, జూన్ 13 (తీన్మార్ న్యూస్):

ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయల ఫీజుల వసుళ్లపై నియంత్రణ ఏదని ప్రభుత్వాన్ని నిలదీయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. చాలా సంవత్సరాల నుంచి ఫీజుల నియంత్రణ కోసం విద్యార్థి యువజన, సంఘాలు తల్లిదండ్రులు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోవడం లేదని, ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్నారని, అందుకే వాళ్ళు రెచ్చిపోతున్నారని, ఫీజుల నియంత్రణ కోసం అనేక చట్టాలు చేసిన కాగితాలకే పరిమితం అయితున్నాయి తప్ప, అమలకు నోచుకోవడం లేదని, విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల వసూల పై ప్రభుత్వము, అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఇప్పటికే అడ్మిషన్, ఎంట్రన్స్, రిజిస్ట్రేషన్, ట్యూషన్, పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ స్టేషనరీ పేర్లతో తల్లిదండ్రులు దోచుకుంటున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని ప్రైవేట్ కార్పొరేటు యజమాన్యాలను, ప్రభుత్వాన్ని తల్లిదండ్రుల నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి దొగ్గెల తిరుపతి, ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు ఓర్సు చిరంజీవి, చిట్యాల విజయ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చిలుక జంపన్న, దేవేందర్ పాల్గొన్నారు.



## ముదిరాజ్‌లను అవమానించడం ప్రభుత్వతీరు సరియైనది కాదు

● తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

ములుగు, జూన్ 13 (తీన్మార్ న్యూస్):



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రభుత్వం ముదిరాజ్ కులాన్ని అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్ష ఆర్థిక సాయం అందజేసే జాబితాలో ముదిరాజ్ కులాన్ని పొందపర్చకపోవడంలో ఆంతర్యం ఏమిటని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ ముదిరాజు లు బీసీ కులాల్లో లేరా ముదిరాజ్లకు కుల వృత్తి లేదా అని ప్రశ్నించారు. వృత్తిదారులకే ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం స్వాగతనీయమని, అందులో ముదిరాజ్లను విస్మరించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అధిక ఓటింగ్ శాతాన్ని కలిగి ఉన్న ముదిరాజ్లను బీసీ సంక్షేమ శాఖ ఎందుకు పరిగణలోనికి తీసుకోలేదో సమాధానం చెప్పాలని అన్నారు. రూ. లక్షసాయం అందించే కులాల జాబితాలో వెంటనే ముదిరాజ్ కులాన్ని కూడా చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలనీ ,వెంటనే సవ రింపు ఉత్తర్వులు జారీచేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా ముదిరాజ్లకు న్యాయం జరుగుతుందని భావిస్తే, ఇప్పుడు కూడా అన్యాయమే జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ముదిరాజ్లకు కనీసం చేపల వేటకు వెళ్లడానికి కావాల్సిన పరికరాలు కూడా కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని, ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ముదిరాజ్ లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కావాలనే జాబితా లో చేర్చలేదని విమర్శించారు. ఏ స్థాయిల తప్పిదం జరిగిందో సమీక్షించి వెంటనే ముదిరాజ్లకు కూడా రూ. లక్ష ఆర్థిక సాయం అందించేలా నిబంధనలు రూపొందించాలని కోరారు.

## రైతు కళ్ళల్లో కన్నీళ్లు-రైతు చేతులకు సంకెళ్లు

● బీర్ల ఐలయ్య



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్):

రైతు కళ్ళల్లో కన్నీళ్లు-రైతు చేతులకు సంకెళ్లు ఈ పరిస్థితి భువనగిరి రాయగిరి ఇంకా మిగిలిన ట్రిబుల్ ఆర్ రోడ్డు లో భూములు కోల్పోయినరైతుల పరిస్థితి. ఈ పరిస్థితి చుస్తే కన్నీరు వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గవర్నమెంట్ భూములు తీసుకోకుండా పేద రైతుల భూములు గుంజుకోవడం చాలా బాధాకరమన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి కేసులు పెట్టడం కేసీఆర్ నిరంకుశపాలనకు నిదర్శనమని అన్నారు. ఈ ఆరెస్ట్ చేసిన రైతులను కోర్టుకు తీసుకొని వచ్చే క్రమంలో వారి చేతులకు సంకెళ్లు ఉండటం కన్నీరు పెట్టించే పరిస్థితి నెలకొందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేస్తున్న అని చెప్పిన కెసిఆర్ దీనికి ఏ సమాధానం చెపుతారని మండిపడ్డారు. నాలుగు దఫాలుగా భూములు ఇస్తూనే ఉన్న కొద్ది భూమిని గుంజుకోవడం చాలా బాధాకరమని అన్నారు. రైతుల కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వారి డిమాండ్లు ను ప్రభుత్వం నెరవేర్చలని బీర్ల ఐలయ్య కోరారు.

## వ్యాపార అడ్డాగా మారిన తాళ్లగడ్డ

● మామిడాల ఫుడ్ జంక్షన్ ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట టౌన్, జూన్ 13(తీన్మార్ న్యూస్):

మెయిన్ రోడ్ విస్తరణతో పాటు సుందరీకరణ పనులతో తాళ్లగడ్డ ఏరియా వేగంగా విస్తరిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన మామిడాల ఫుడ్ జంక్షన్ ను మంత్రి జగదీష్ రెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం, ఎస్పీ ఆఫీసు నిర్మాణం చేసిన తరువాత తాళ్లగడ్డలో పలువురు వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి, కక్కిరేణి నాగయ్య, పిళిక వీరయ్య, సతీష్, జలగం సత్యం, ఫుడ్ జంక్షన్ యజమాని కళాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

● దివ్యాంగుడి పుట్టిన రోజు సందర్భంగా నూతన వస్త్రాలు అందించిన తస్లీమా



ములుగు, జూన్ 13 (తీన్మార్ న్యూస్):

సమాజంలో దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు జంబోజు రాకేష్ అనే యువకుడి జన్మదిన వేడుకలను మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి తస్లీమా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతడితో కేక్ కట్ చేపించి, నూతన వస్త్రాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తస్లీమా మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదనే కృతనిశ్చయం కలిగి మనోధైర్యంతో ముందుకుసాగాలని తస్లీమా అన్నారు. దివ్యాంగులకు ఎలాంటి సమస్య ఎదురైనా అక్కగా సోదరిగా తోడుంటానని తస్లీమా భరోసా ఇచ్చారు, తన పుట్టిన రోజు చేసినందుకు గాను రాకేష్ తస్లీమాకు కృతజ్ఞతలు తెలిపాడు.

# ఎవరికి లాభం..? ఎవరికి నష్టం..?

- పాలేరులో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ వివాదం
- ఒక్కసారిగా హీట్ పెరిగిన రాజకీయ వివాదం
- సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఇరు పార్టీలు

**కూసుమంచి, జూన్ 13 (తీన్మార్ న్యూస్):**

పాలేరు నియోజకవర్గంలో ఇప్పటివరకు అధికార పార్టీలో వర్గ విభేదాలే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇది కాస్తా నియోజకవర్గంలో జరిగిన ఓ వివాదంతో ఒక్కసారిగా అధికార బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీగా మారింది. ఇప్పుడు ఇదే నియోజకవర్గంలో హాట్ టాపిక్. ఒక్కోసారి అనుకోకుండా జరిగిన వివాదాలు ఒకరికి లాభాన్ని కలిగిస్తే , మరొకరికి నష్టాన్ని కలిగిస్తుంది. ఇక రాజకీయ వివాదాలు అయితే ఒకరికి బలంగా మారి ఓట్లు రాల్చితే, మరొకరికి ప్రజల్లో వ్యతిరేకత మొదలై రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారుతుంది. ఇప్పుడు అటువంటి పరిస్థితులే పాలేరు నియోజకవర్గంలో గోచరిస్తున్నాయి. నిన్న కాక మొన్న కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామంలో దేవుడి ఊరేగింపు సందర్భంగా అధికార బీఆర్ఎస్ , ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య చోటు చేస్తున్న వివాదం ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారి చర్చకు దారితీసింది. ఈ వివాదం ఏ పార్టీకీ లాభం ..? ఏ పార్టీకీ నష్టంగా మారబోతోంది అనే చర్చ కొనసాగడం కొస మెరుపు. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఊరు వివాదం రాజకీయ పార్టీల మధ్య వివాదంగా మారింది. ఆరోజు ఊరేగింపు సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కారుపై దాడికి పాల్పడ్డారని వారిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం పెట్టీ మరి ఎమ్మెల్యే కందాళ పై బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు , అక్రమ కేసులు పెడితే తగిన విధంగా బుద్ధి చేపుతామని నాయకులు హెచ్చరించారు. వెంటనే మేమేమీ తక్కువ కాదు అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వివాదానికి కారణం ఎదైన , ఈ వివాదం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా మారిపోయింది. చివరికి సోషల్ మీడియా వేదికగా కూడా అనుకూల, వ్యతిరేక వర్గాలు ఈ వివాదంలో తమ తప్పులేదు అనే చెప్పుకునే ప్రయత్నం జరిగిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ వివాదమే నియోజకవర్గంలో ఎవరికి లాభం..? ఎవరికి నష్టం..? అని బేరీజు వేస్తున్నారు.

**కాంగ్రెస్ వాసన పోగొట్టుకున్న కందాళ..**

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచి తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్ళగానే ఆయన వ్యతిరేకులు పనిగట్టుకుని చేసిన ప్రధాన విమర్శ , కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు అనుకూలంగా ఉన్నారని , అయన పక్కన అందరూ



కాంగ్రెస్ వాళ్ళే అనే విమర్శ కొన్నాళ్ళు కొనసాగినా అది విమర్శగానే మిగిలిపోయింది. ఇప్పుడు ముత్యాలగూడెం గ్రామంలో జరిగిన వివాదంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మీదా కేసులు నమోదు కావడంతో దానికి కారణం ఎమ్మెల్యేనే అని, వాటిని అక్రమ కేసులు అంటూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ పెట్టీ నేరుగా ఎమ్మెల్యే పైనే విమర్శలు చేశారు. ఇది ఒక వైపు ... ఈ వివాదం ఎమ్మెల్యే కందాళకు ఇప్పటి వరకు ఉందనుకున్న కాంగ్రెస్ వాసన పూర్తిగా తొలగిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే నియోజకవర్గంలో బీఆర్ఎస్ సైన్యానికి సేనాధిపతి ఆయన. దీంతో బీఆర్ఎస్ పార్టీపై పూర్తి స్థాయిలో పట్టు సాధించారనే చర్చ కొనసాగుతుంది. ఇప్పుడు ఆయన అనుచర గణం ఆయన వెన్నంటే ఉంది. ఆయనపై విమర్శలు చేయడం కాదు ఈగ కూడా వాలనివ్వని సైన్యం ఆయన సొంతం. ఇది ఆయనకు లాభం కలిగించేదే కానీ మా ఓట్లతో విజయం సాధించి ఎమ్మెల్యే గా గెలుపు పొందాడు అనే కాంగ్రెస్ విమర్శను ఆయన మరి కొంతకాలం మోయాల్సిందే. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధిస్తే ఈ విమర్శకు ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంటుంది.

**కంగీ"రేసు" లోకి వచ్చింది...**

పాలేరు కాంగ్రెస్ కంచుకోట. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంతో బలంగా ఉన్న గత కొంత కాలంగా పాలేరులో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇబ్బందులు వస్తె తమ పక్కన నిలబడే నాయకుడు కరువయ్యాడు. ఇదే విషయంపై బహిరంగ విమర్శలు కూడా వచ్చాయి. ఇటీవల రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ జెండా ఎత్తుకొని ఊరు ఊరు



తిరుగుతూ పాలేరులో కాంగ్రెస్ భవిష్యత్ నాయకుడిగా వెలిగెందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసి పట్టుకొనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అటువంటిదే ముత్యాలగూడెం వివాదం. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బరోసా నేనే అనే సంకేతం ఎంత గట్టిగా పంపగలిగితే రానున్న రోజుల్లో ఆయనే కాంగ్రెస్ నాయకుడు అనే నమ్మకం కార్యకర్తలలో వస్తె ఆయన రాజకీయ భవిష్యత్ కు డోకా లేదు. ఇప్పుడు రాయల ఆ ప్రయత్నం గట్టిగానే చేసేలా కాంగ్రెస్ నాయకులపై , కార్యకర్తలపై దాడి జరిగిందని తెలియగానే పొద్దు పొద్దున్నే జిల్లా అధ్యక్షుడితో కలిసి ముత్యాలగూడెం గ్రామం చేరుకొని వారిని పరామర్శించడం , సమావేశం పెట్టీ ఎమ్మెల్యే పై నేరుగా విమర్శలు చేయడం ఖండించడం జరిగింది. ఒక్కసారిగా ఈ వివాదం రాజకీయ రంగు పులుముకోవడే కాక ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆశిస్తున్నది జరిగిందనే చెప్పాలి. కొంత స్తబ్దత ఉన్న కాంగ్రెస్ లో ఒక ఊపు వచ్చిందనే చర్చ జరుగుతుంది. ఎప్పుడు లేనిది కాంగ్రెస్ నాయకులు బయటికి వచ్చి నేరుగా ఎమ్మెల్యే పైనే విమర్శలు చేయడం. అంతే ఘాటుగా కాంగ్రెస్ కు కౌంటర్ గా బీఆర్ఎస్ నాయకులు కూడా ప్రెస్ మీట్ ఎమ్మెల్యే కారుపై దాడిని ఖండిస్తూ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెపుతామనీ, ఎమ్మెల్యే సహాయ గుణం తెలిసిన ఎవరు ఆయనపై ఆరోపణలు చేయరని విమర్శించారు. ప్రెస్ మీట్ పెట్టడంతో వివాదానికి మరింత ప్రచారం పెరగడమే కాకుండా రెండు పార్టీల బలబలాలు గా మారి రాజకీయ వాతావరణం వేడెక్కేలా చేసింది. అంటే ఒకరకంగా ఈ వివాదం కాంగ్రెస్ కి ప్లస్ అవుతూ పార్టీలో కదలికకు కారణం అయిందనే చెప్పుకోవాలి. ఇప్పుడు ఈ వివాదం ఎవరికీ లాభం ..? ఎవరికి నష్టం అనేది మరి కొన్ని రోజుల్లో తెలుస్తుంది.



## భవన నిర్మాణ కార్మికులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి



**మక్తల్, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

ఊట్కూరు మండలం పెద్దపొర్ల గ్రామంలో హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ లిమిటెడ్ (సి ఎస్ సి) వారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య వక్త తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి యస్ కిరణ్, గ్రామ ఉప సర్పంచ్ ఈశ్వర్ నారాయణపే జిల్లా కో ఆర్డినేటర్ అబ్దుల్ నయం ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కనక రాయుడు పాల్గొని మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడు, కార్మికురాలు బిపి, షుగర్, ఊపిరితిత్తుల మరియు ఈ సి జి పరిక్షలతొ పాటు 50 రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు కాబట్టి నిరుపేద మధ్యతరగతి కార్మికులకు మంచి అవకాశం ఇవే టెస్టులు బయట ప్రవేట్ హాస్పిటల్లో చేయించుకుంటే 15, 20 వేల ఖర్చు అవుతుంది ఈ క్యాంపు ద్వారా ఉచితంగా చేస్తాఉన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పరిక్షలు చేసుకొవాలని అన్నారు. సమాజంలో అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. చనిపోయిన తర్వాత హార్ట్ ఎటాక్ అని బిపి వల్ల పక్షవాతమని తదితర సాకులు వెతుక్కోవాల్సిన పరిస్థితి నేడు కొనసాగుతున్నది. మనుషులు బతికున్నప్పుడే ప్రతినెల వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఉంటే ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఉంటాయి. భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు హైదరాబాద్ ద్వారా ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ కార్మికులు సుశాంత్ నాగప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల తొలగింపు ఉద్రిక్తత

**మహబూబాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

మహబూబాబాద్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో 255/1 సర్వే.నెంబర్ ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు సీబీ ల సహాయం, పోలీసు బలగాల తో తొలగించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో గుడిసె వాసులు వాగ్వివాదానికి దిగారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు ఇక్కడి వెనుతిరిగి పోవాలంటూ గుడిసేవాసులు ఆందోళన కు దిగారు. వారిని పోలీసులు బలవంతంగా పోలీసులు నెట్టివేసి, గుడిసెలను తొలగించారు.

# జెండాలు మార్చినా... లాభం లేదు

**కరీంనగర్ , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కీలక నేతలు వారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన సీనియర్లు. కాంగ్రెస్ అధికారానికి దూరం కావడంతో పార్టీ మారాలని జంప్ అయ్యారట. గంపెడాశలతో గులాబీ తీర్థం పుచ్చుకున్న ఆ నేతలకు?ఏ పదవీ దక్కకపోవడంతో అడియాశలయ్యాయట. కాంగ్రెస్‌లో కాంతులీనిన వారి పొలిటికల్ లైఫ్? ఒక్కసారిగా కళావిహీనంగా మారిందని వాపోతున్నారట. ఏదో ఒక పదవి వస్తుందని ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న వారంతా?ఎన్నికలు సమీపిస్తుండటంతో మెల్లగా నోరు విప్పుతున్నారట. ఆశించిన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు రాక. ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించే పరిస్థితి కూడా లేదట. పార్టీలో చేరిన తర్వాత కనీస ప్రాధాన్యం దక్కక లోలోపల కుమిలి పోతున్నారట సదరు నేతలు. ఇలాగైతే తాము పాలిటిక్స్‌కు దూరం అయినట్టేననే భయం?వారిలో మొదలైందట,కరీంనగర్ అసెంబ్లీ నుంచి చల్మెడ లక్ష్మీనర్సింహరావు?రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. మంత్రి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తూ ఆయన బీఆర్ఎస్‌లో చేరారని ప్రచారం జరిగింది. ఎమ్మెల్యేల కోటా, స్థానిక సంస్థల కోటా, నామినేటెడ్ కోటాలోని ఎమ్మెల్సీలు ఒక్కొక్కటిగా భర్తీ కావడంతో చల్మెడ ఆశలపై చన్నీళ్లు చల్లినట్టయిందట. వేములవాడ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉంటారని ప్రచారం మొదలైందట. ఆయన స్వగ్రామైన మలకపేట ఆ నియోజకవర్గంలోనే ఉండడంతో పాటు?ఆయన ట్రస్టు ద్వారా పలు కార్యక్రమాలు చేస్తున్నారు. కోర్టు కేసులతో చెన్నమనేని రమేష్‌కు ఈసారి టికెట్ రాదని?తొలుత వ్యూహాత్మక ప్రచారం ప్రారంభించారట. వేములవాడలో లక్ష్మీనర్సింహారావే బీఆర్ఎస్ అభ్యర్థి అని పార్టీలో డిస్కషన్ నడుస్తోందట. దీంతో రమేశ్‌బాబుకు, చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మధ్య కోల్డ్ వార్ షురూ అయిందట. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినా?చల్మెడ కలిసిరావడం లేదన్న చర్చ నడుస్తోంది.చొప్పదండి మాజీ శాసనసభ్యుడు కోడూరి సత్యనారాయణను? గౌడ సామాజిక వర్గంలో బలమైన నేత. ఆయన చేరితో చొప్పదండి, కరీంనగర్ అసెంబ్లీకలో కలిసి వస్తుందని బీఆర్ఎస్లో జాయిన్ చేసుకున్నారట. ఆయనకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి లేదా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. ఓ దశలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవివి ఆయన పేరు తెరపైకి వచ్చిందట. అవేమి దక్కక పోగా?క్రమేపి పార్టీలో ఆయన ప్లేస్ నామమాత్రంగా మారిందట. పాపం ఈ మాజీ ఎమ్మెల్యే కరివేపాకులాగా మారారని చర్చ సాగుతోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైన తన సత్తా చూపాలని భావిస్తున్నారట కోడూరి. మరో సీనియర్ నేత సంతోష్‌కుమార్..సైతం బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్నారట. ఆయన తర్వాత చేరిన ఎల్ రమణకు ఎమ్మెల్సీ పదవి రావడంతో?తెరమరుగయ్యారట. వచ్చే ఎన్నికల్లో తన సత్తా చూపించాలని ఫిక్స్ అయ్యారట.మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్?రసమయి బాలకిషన్ చేతిలో వరుసగా రెండుసార్లు ఓడిపోయారు. 2018లో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. గులాబీ పార్టీలో ఆరేపల్లి మోహన్‌కు సముచిత స్థానం దక్కలేదని వాపోతున్నారట. మానకొండూరు టికెట్ ఆశిస్తున్న ఆయనకు అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదట. పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో పక్కదారులు చూస్తున్నారట. కాంగ్రెస్‌లో ఎదురు లేని స్థితి నుంచి ప్రస్తుతం ఉనికి కోసం పాకులాడాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారట మోహన్ అనుచరులు. తన అనుచరులతో చర్చలు జరిపిన మోహన్ తాడో పేడో తేల్చుకోవాలని డిసైడ్ అయ్యారట.

# జగ్గారెడ్డి... రిటైర్మెంటేనా...

**మెదక్ , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఏదో ఒక కార్యక్రమంతోనో, మాటలతోనో వార్తల్లో ఉండే నాయకుడు జగ్గారెడ్డి. ఎందుకో.. గత కొన్ని నెలలుగా మ్యూట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారాయన. మాటలే కా దు.. ఆయన ఎవరికీ కనిపించడం కూడా లేదట. ఎందుకన్నది ఎవ రికీ తెలియడం లేదట. అందుకే ఆ మౌనానికి అర్ధాలు, నానార్థాలు, విపరీతార్థాలు వెదికే పనిలో ఉన్నారట గాంధీభవన్‌లో కొందరు. చా లా రోజుల నుంచి మౌనముద్రలో ఉన్నారు టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడె ంట్ జగ్గారెడ్డి. అడపా దడపా నోరు తెరిచినా? నైరాశ్యపు మాటలు తప్ప మునుపటిలా ఉరుములు, మెరుపులు ఉండటం లేదు. రాహు ల్ గాంధీ పాదయాత్రకు ముందు కూడా చాలా రోజులు ఇలాగే గా యబ్ అయ్యారు జగ్గారెడ్డి. దీంతో ఆయన ఏం చేస్తారు? ఏం చేయ బోతున్నారన్న చర్చ జరిగింది.రాహుల్ పాదయాత్రలో రీ ఎంట్రీ ఇచ్చిన జగ్గారెడ్డి ఆ తర్వాత కూడా కామ్‌గానే ఉన్నారు. అలా ఎందు కంటే? చేసే వాళ్ళని చేయనివ్వండి.. నేను మాట్లాడితే నష్టమం టున్నారట.. పైగా కోవర్టులంటున్నారని అసహనంగా ఉన్నట్టు తెలిసింది. పార్టీ కోసం ఎవ్వరూ మాట్లాడని రోజుల్లో కూడా? కేసీఆర్‌కి వ్యతిరేకంగా తాను కార్యక్రమాలు నిర్వహించానని, ఆ సేవ ల్ని గుర్తించకుండా సింపుల్‌గా కోవర్ట్ ముద్ర వేస్తుంటే ఏం చేయాలని సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట జగ్గారెడ్డి. జరుగుతు న్న తప్పుల్ని సరిదిద్దుకోవడం మానేసి.. పార్టీ మంచి కోసం మాట్లాడే వాళ్ళ మీద ముద్రలు వేసుకుంటూ పోతే నష్టం ఎవరికని అడుగుతు న్న జగ్గారెడ్డికి?. ఇప్పుడు కొత్తగా అధిష్టానం కూడా తనను లైట్ తీసుకుంటోందా అన్న అనుమానం కలుగుతోందట.తాను.. ఎందు కు యాక్టివ్‌గా లేనో తెలుసుకోవాలన్న విషయాన్ని మర్చిపోయారం టూ అసహనంతో రగిలిపోతున్నారట జగ్గారెడ్డి. పీఏసీ మీటింగ్‌లు, పార్టీ సభలు, సమావేశాల్లో హడావిడి చేసే లీడర్ ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్న పట్టింపే నాయకత్వానికి లేదా అన్న ప్రశ్నలు గాంధీభవన్‌లో వినిపిస్తున్నాయట. ఓ వైపు ఎన్నికలు దగ్గర పడుతు ంటే.. అందర్నీ కలుపుకోవాల్సింది పోయి.. జగ్గారెడ్డిని ఇలా వదిలేస్తా_రా అన్న చర్చ సైతం జరుగుతోందట. అంతకు ముందు ఒకటి రెం డుసార్లు ఇన్చార్జ్ థాక్రేని కలిసి పార్టీని ఎన్నికలకు సిద్ధం చేసే అంశా లపై చర్చించారట జగ్గారెడ్డి . గ్రేటర్ హైదరాబాద్‌లో బలహీనంగా ఉన్నామని, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియో జకవర్గాలకు ఇన్ఛార్జ్‌లను కూడా నియమించకపోవడం లాంటి అంశాలను చర్చించారట. కానీ.. ఆ తర్వాత తన సూచనలపై చర్చ జరగడం గానీ, వాటికి సంబంధించి చర్యలు తీసుకోకపోవడ ంగానీ..లేకపోవడంతో తీవ్రంగా రగిలిపోతున్నారట జగ్గారెడ్డి. అది నియోజకవర్గ సమస్య అయినా.. పార్టీ సమస్య అయినా.. ఘాటుగా స్పందించే అలవాటున్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనం దేనికి సంకేతమన్న చర్చ టి కాంగ్రెస్‌లో జరుగుతోంది. అందర్నీ కలిపి పని చేయించాలన్న కర్ణాటక ఫార్ములానే తెంలగాణలో కూడా అమలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ అధిష్టానం ఈ వ్యవహారాన్ని ఎలా డీల్ చేస్తుందో చూడాలి.

## కుక్కల దాడిలో 40 గొర్రెలు మృతి

**అన్నమయ్య, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

కుక్కల దాడిలో నలభై గొర్రెలు మృతి చెందిన ఘటన బి.కొత్తకోట మండలం బడికాయల పల్లి గ్రామంలో జరిగింది. సోమవారంర్ధరాత్రి ప్రాంతంలో రైతు పసుపులేటి వెంకటరమణ కు చెందిన గొర్రెల పాకలో ఉంచిన సుమారు 40 గొర్రెల పై కుక్కలు విచక్షణారహి తంగా దాడి చేసి తిన్నాయి. ఉదయం 6 గంటల సమయంలో గమనించిన రైతు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడు. అయినా అధికారులు పట్టించుకోలేదని అన్నాడు.మాకు ఇంకేం పని లేదా అంటూ ఉన్నతాధికారులు చెప్తే తప్ప మేము ఎక్కడికి రాము అంటూ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దురుసుగా మాట్లాడినట్లు అరోపించాడు. సమయానికి పశు వైద్య అధికారులు స్పందించి ఉంటే మా గొర్రెలు కొన్నయినా బతికేయంటూ రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. చనిపోయిన గొర్రెల సుమారు రెండున్నర లక్షల వరకు ఉందని తెలిపిన రైతు ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## జగన్ వ్యూహాత్మక మౌనం

**విజయవాడ, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, కేంద్రంలో ఉన్న బీజేపీ అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇప్పటి వరకూ అందరికీ ఓ గట్టి నమ్మకం ఉంది. వైఎస్ఆర్‌సీపీ ఎలాంటి విషయాల్లోనూ కేంద్రానికి ఎదురు చెప్పకపోవడమే కాదు.. లవ్ విషయంలోనూ కేంద్రాన్ని ప్రశ్నించిన సందర్భం కూడా లేదు. పైగా పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం వంటి విషయాల్లో బీజేపీ తరపున వకాల్తా పుచ్చుకుని ఇతర పార్టీలకు సీఎం జగన్ నీతులు కూడా చెప్పారు. అలాంటి సహకారం అందిస్తున్నా.. బీజేపీ అగ్రనేతలు మాత్రం జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తిరుపతిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సీఎం జగన్ పాలనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పాలనా వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేశారు. పాలన అంతా స్కాముల మయమేనన్నారు. ఆదివారం అమిత్ షా మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ సిగ్గుపడాలని కూడా అన్నారు. నిజానికి బీజేపీ ఏర్పాటు చేసుకుని జన సంపర్క్ అభియాన్ సభలు.. అంటే నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనా విజయాలపై ప్రచారం చేయడానికే. కానీ ఏపీలో .. ప్రత్యేకంగా అప్రకటిత మిత్రుడిగా ఉన్న జగన్ ను టార్గెట్ చేయడంతో వైసీపీ స్పందనేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ అగ్రనేతల విమర్శల తర్వాత సీఎం జగన్ క్రోసూరు సభలో పాల్గొన్నారు. తన సర్కార్ పై ఘాటు ఆరోపణలు చేసిన బీజేపీ అగ్రనేతలకు జగన్ గట్టిగా కౌంటర్ ఇస్తారని చాలా మంది అనుకున్నారు. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. తనకు బీజేపీ అండగా ఉండకపోవచ్చని మాత్రం చెప్పుకున్నారు. ఇప్పటి వరకూ బీజేపీ అండగా ఉందని.. ఇక ముందు ఉండకపోవచ్చన్న అర్థంలో మాట్లాడారు కానీ.. నేరుగా బీజేపీపై ఎటాక్ చేయాలని అనుకోలేదు. అందుకే మళ్లీ టీడీపీనే టార్గెట్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పల్లెత్తు మాట అనకపోయినా.. పార్టీ నేతలతో మాత్రం ఆయనపై విరుచుకుపడేలా కొంత మందికి పర్మిషన్ ఇచ్చారు. బయట నుంచి ఎవరి వచ్చి టీడీపీని పొడిగినా.. వైసీపీని విమర్శించినా.. పేర్ని నాని, కొడాలి నాని ఇద్దరికీ కౌంటర్ ఇవ్వాలనే సిగ్నల్స్ వెళ్లాయి. ఈ సారి కూడా వారిద్దరూ రంగంలోకి దిగారు. పేర్ని నాని పార్టీ ఆఫీసులో కూర్చుని జేపీ నడ్డాపై తీవ్రమైన విమర్శలు చేశారు. కొడాలి నాని కొన్ని మీడియా చానళ్లతో జేపీ నడ్డాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. వీటిపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాపై కూడా వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ .. టీడీపీ ట్రాప్ లో పడిందన్నారు. అయితే జగన్ స్పందించకపోదంతో..దిగువస్థాయి నేతలు ఏం మాట్లాడినా.. ప్రజల్లో కి వెళ్లజం లేదు. బీజేపీ అగ్రనేతల ఆరోపణలపై స్పందించడానికి జగన్ సిద్ధంగా లేకపోవడంతో..కేసుల భయమేనని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. వారు చేసిన ఆరోపణల్ని అంగీకరిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.

## దోస్తు... మేరా దోస్తు....

- **అజీజ్ తో కోటంరెడ్డి చర్చలు**

**నెల్లూరు , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

నెల్లూరు రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నెల్లూరు జిల్లాలో వైసీపీ బహిష్కృత ముగ్గురు ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నిన్న మొన్నటి వరకు ఉప్పునిప్పుగా ఉన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ అబ్దుల్ అజీజ్ ఇప్పుడు ఒక్కటయ్యారు. అబ్దుల్ అజీజ్ ని కోటంరెడ్డి పరామర్శించడంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరినట్టేనని తెలుస్తోంది. అబ్దుల్ అజీజ్ రాజకీం వైసీపీనుంచే మొదలైంది. గతంలో ఆయన వైసీపీ తరపున నెల్లూరు నగర మేయర్ గా ఎంపికయ్యారు. ఆయన విజయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ పాత్ర చాలా ఎక్కువ. అయితే గెలిచీ గెలవగానే అజీజ్ ప్లేటు ఫిరాయించారు. టీడీపీలోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఎమ్మెల్యేలు అనిల్, కోటంరెడ్డి.. అజీజ్ తో విభేదించారు. పార్టీ మారిన నాయకుడంటూ చాలాసార్లు దెప్పిపొడిచారు. కాలక్రమంలో ఇప్పుడు కోటంరెడ్డి కూడా వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చారు. అయితే టీడీపీ రూరల్ టికెట్ విషయంలో వీరిద్దరి మధ్య పోటీ ఉంది. కోటంరెడ్డిని టీడీపీలో చేర్చుకోవద్దంటూ అజీజ్ వర్గం గొడవ చేస్తోంది కూడా. కానీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి నెల్లూరు రూరల్ టీడీపీ టికెట్ ఖాయమంటూ ఇటీవల సంకేతాలు వెలువడ్డాయి. దీంతో అజీజ్ అనివార్యంగా పోటీనుంచి తప్పుకోవాల్సి వస్తోంది. ఈ దశలో వీరిద్దరూ చేతులు కలపడం టీడీపీ వర్గాల్లో సంతోషం నింపింది. అనారోగ్య కారణంగా నెల్లూరు నగరంలోని హరనాథపురం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీఇన్ చార్జి అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రం లోకి రావాలని ఆకాంక్షించారు. అబ్దుల్ అజీజ్ టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా, రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ గా ఉండడం, వైసీపీ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉండటంతో వీరి మధ్య కొంతకాలం మాటలు కూడా కరువైన పరిస్థితి. అయితే ఇటీవల రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార వైసీపీకి దూరంగా జరిగి తెలుగుదేశం పార్టీలో చేరబోతున్న నేపథ్యంలో ఇద్దరి కలయిక అనివార్యమైంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గట్టిపోటీ ఎదురైనా, శ్రీధర్ రెడ్డి చివరకు విజేతగా నిలిచారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దగ్గరవడంతో వైసీపీ క్రమంగా బలహీనపడింది. రూరల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లలో మెజార్టీ వర్గం కోటంరెడ్డికి సన్నిహితంగా ఉంటోంది. కొంతమంది ఎంపీ ఆదాల వైపు వెళ్లినా ఎన్నికలనాటికి కోటంరెడ్డి దగ్గరకు వచ్చేస్తారని తెలుస్తోంది. ఈ దశలో 2024 ఎన్నికలనాటికి నెల్లూరు రూరల్ లో టీడీపీ మరింత బలోపేతమవుతుందని అర్థమవుతోంది. శత్రువులుగా ఉన్న కోటంరెడ్డి, అబ్దుల్ అజీజ్ కూడా ఒక్కటవడంతో నెల్లూరు రూరల్ లో టీడీపీ విజయం ఖాయమని అంటున్నారు. నెల్లూరు రూరల్ టికెట్ కోటంరెడ్డికి ఇస్తే, అసంతృప్త అజీజ్ ని అధిష్టానం ఎలా బుజ్జగిస్తుందో చూడాలి.

## చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం

**కరీంనగర్, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు ఢీకొనడం తో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు నవీన్,మహేష్. చొప్పదండి, చాకుంట గ్రామాలకి చెందినవారు. ఘటనలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పాలకుర్తి చరణ్ పరిస్థితి విషమంగా వుంది.

# విజయనగరంలో కాల్ మనీ కలకలం

**విజయనగరం, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేకెత్తించిన కాల్ మనీ కేసులు మరోసారి తెరమీదకు వచ్చాయి. గతంలో విజయవాడలో కలకలం రేపిన ఈ కేసులు ఇప్పుడు మాత్రం విజయనగరంలో తాజాగా బయట పడ్డాయి. విజయనగరం జిల్లాలోని జామి మండల కేంద్రానికి చెందిన చుక్కా వెంకట రావు అలియాస్ బస్సన్న తమను వేధిస్తున్నాడంటూ జిల్లా ఎస్పీ స్పందనలో చుక్కా మహాలక్ష్మి, పొట్నూరు భవాని అనే ఇద్దరు మహిళా బాధితులు ఫిర్యాదు చేశారు. జామి మండల కేంద్రంలో చుక్కా వెంకట్రావు చిట్టీల నిర్వహించే వాడని ఈ క్రమంలో తమ నుంచి అక్రమంగా లక్షలకు లక్షల వసూలు చేశాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అతన్ని చిట్టీల డబ్బులు తిరిగి ఇమ్మంటే ఇంకా వడ్డీ కట్టాల్సి ఉందని, అది కట్టలేని పక్షంలో తమను పడుకోమని వేధిస్తున్నాడని, తమను కులం పేరుతో బూతులు తిడుతున్నారు అని స్పందనలో ఫిర్యాదు చేశారు.చుక్కా వెంకట్రావు వద్ద 14 లక్షల రూపాయలకు 3 చిట్టీలు కట్టామని, ప్రతీ నెలా చిట్టీల కోసం కట్టాల్సిన డబ్బులు లేటయిపోయిందని చుక్కా వెంకట్రావు ఫెనాల్టీలు వేసి వసూలు చేసేవాడని పేర్కొన్నారు. అలా ఫెనాల్టీల రూపంలో మరో 6 లక్షలు, వడ్డీల రూపంలో మరో 9 లక్షలు చుక్కా వెంకట్రావు కట్టించుకున్నట్టు పేర్కొన్నారు. అలా 14 లక్షల చిట్టీల కోసం పొట్నూరు భవాని నుండి ఇప్పటివరకు 29 లక్షలు వెంకట్రావు వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఇప్పుడు మరో 6 లక్షలు కట్టాల్సి ఉందని, లేని పక్షంలో తనతో పడుకోవాంటూ వేధిస్తున్నాడని పొట్నూరు భవాని అనే మహిళ ఫిర్యాదులో పేర్కొంది. మరోపక్క చుక్కా మహాలక్ష్మి వెంకట్రావు వద్ద లక్షా 70 వేల రూపాయలు అప్పు తీసుకుని, 3 లక్షల రూపాయల చొప్పున మూడు చిట్టీలు కట్టింది.తీసుకున్న అప్పు, దాని వడ్డీలు, చిట్టీలకు ఫెనాల్టీలు, వడ్డీలు కలిపి నుండి ఇప్పటి వరకు చుక్కా మహాలక్ష్మి నుంచి 18 నుంచి 20 లక్షలు వసూలు చేశాడట చుక్కా వెంకట్రావు. ఇవి కాక తనఖా కింద ఇంటి డాక్యుమెంట్ లు, బంగారు నగలు వసూలు చేసిన చుక్కా వెంకట్రావు డబ్బులు కట్టిన వివరాలు పొందుపరిచే జమా పుస్తకాలు చించేసినట్టు సదరు బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. దుబాయ్ వెళ్లక ముందు తమ వద్ద నుంచి ఖాళీ స్టాంప్ పేపర్లు, ప్రాంసరీ నోట్లపై సంతకాలు చేయించుకుని మోసం చేశాడని ఆరోపిస్తున్నారు. దుబాయ్ లో రెండేళ్ల పాటు పని చేసి సంపాదించిన మొత్తం డబ్బులు వెంకట్రావుకే కట్టామని, ఇప్పుడు తిరిగి చెల్లించమని అడిగితే తమను వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు బాధితులు. తామే కాదు అనేకమంది వెంకట్రావు బాధితులు సూసైడ్ లు చేసుకున్నారని, తమను ఆదుకోవాలని.. లేదా తమకు ఆత్మహత్యలే గతి అని అంటూ బాధితులు వాపోయారు.

# నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్తం విలువని తెలపాలనే ఉద్దేశంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్14న నిర్వహిస్తున్నారు. 1901లో ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ విజేత కార్ల్ లాండ్‌స్టీనర్ మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు. దీంతో ఆయన జయంతి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని 2004లో అన్ని దేశాల్లో నిర్వహించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. అయితే రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు. 18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులు. కనీసం రక్తదాతల శరీర బరువు 50 కిలోలు ఉండాలి. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారు. 'ఓ' గ్రూప్‌రక్తం కలిగిన వారిని విశ్వదాత అని, 'ఏబీ'. గ్రూపుల రక్తం కలిగినవారిని విశ్వగ్రహీత అని అంటారు. రక్తదానం చేస్తే బలహీనపడి, నీరసించిపోతారు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత ఎటువంటి బలహీనత సంభవించదు. ఎప్పటిలా ఆరోగ్యంగా ఉంటారు. శ్రమతో కూడిన కష్టమైన పనులు చేసుకునే




వారు ఇంతకుముందులా పనిచేసుకోలేరు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు. రక్తదానం చేసే సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుంది అని ఒక అపోహ ఉంది కానీ రక్తదానం సమయంలో ప్రత్యేకమైన సూది గుచ్చేటప్పుడు కలిగే చిన్నపాటి నొప్పి తప్పించి ఎటువంటి తీవ్రమైన నొప్పి ఉండదు. రక్తదానం వల్ల ఎయిడ్స్ సంక్రమించవచ్చు అని ఒక అపోహ ఉంది. వాస్తవానికి రక్తదానం పూర్తి శాస్త్రీయమైన, సురక్షితమైన పద్దతులలో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశంలేని విధంగా జరుగుతుంది.

# ఎన్డీయే బలపరిచే పనిలో అమిత్ షా

**విజయవాడ , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అస్పష్టత ఉంది. అందరు చూపు బీజేపీ వైపే ఉంది. బీజేపీ ఓటు బ్యాంక్ ఉపయోగపడుతుందని ఎవరూ అనుకోవడం లేదు కానీ.. ఆ పార్టీ తల్చుకుంటే ఎన్నికల్ని ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించగలదని.. అదే ఫలితాలకు కీలకమని ఎక్కువ మంది నమ్ముతున్నారు. అందుకే ఆ పార్టీ ఎటు వైపు మొగ్గుతుందన్నది కీలకంగా మారింది. ఇలాంటి సమయంలో ఏపీకి వచ్చిన జేపీ నడ్డా, అమిత్ షా అధికార పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. అమిత్ షా ..త ఎన్డీఏకు ఏపీలో 20 సీట్లు ఇవ్వాలని ప్రజల్ని కోరారు. అక్కడే బీజేపీ అగ్రనేత ఏపీలో పొత్తులపై హింట్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో పొత్తులపై అమిత్ షా విశాఖలో పరోక్షంగా సంకేతాలు ఇచ్చి వెళ్లారని భావిస్తున్నారు. విశాఖలో నిర్వహించిన జన సంపర్క అభియాన్ బహిరంగసభలో మాట్లాడిన ఆయన? ఎన్డీఏ పక్షాలకు ఇరవై సీట్లను ఇవ్వాలని ప్రజలను కోరారు. మామూలుగా ఒంటరిగా పోటీ చేయాలనుకుంటే ? బీజేపీకి ఇరవై సీట్లు ఇవ్వాలని కోరేవారు. అయితే ఎన్డీఏ అని ప్రత్యేకంగా చెప్పడంతో కొత్త పొత్తులపై అమిత్ షా సంకేతాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. నిజానికి ఇప్పటికీ బీజేపీతో జనసేన పొత్తు అధికారికంగా ఉంది. రెండుపార్టీలు పొత్తులో ఉన్నామని చెప్పుకుంటున్నాయి. కానీ ఎవరూ కలవడం లేదు. రాష్ట్ర బీజేపీ నేతల తీరుపై పవన్ అసంతృప్తిగా ఉన్నారు. వారితో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. అందుకే పొత్తులోనే ఉన్నా ఎవరి రాజకీయం వారు చేస్తున్నారు. అమిత్ షా కూడా ఎన్డీఏ అన్నారు కానీ బీజేపీ, జనసేన కూటమికి అనలేదు. అసలు జనసేన ప్రస్తావన తీసుకు రాలేదు. ఇటీవలి కాలంలో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను తీసుకు రావాలని అమిత్ , షా మోదీ గట్టిగా ప్రయత్నిస్తున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. వదిలి పెట్టి వెళ్లిపోయిన పార్టీలను మళ్లీ ఆహ్వానిస్తున్నారని అంటున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా కూటమి నుంచి వెళ్లిపోయిన అకాలీ దళ్ మళ్లీ బీజేపీతో జత కట్టేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణాది నుంచి టీడీపీ, జేడీఎస్ వంటి పార్టీలను ఆహ్వానిస్తున్నట్లుగా చెబుతున్నారు. మొత్తంగా ఏపీలో ఎన్డీఏ ప్రస్తావన తీసుకు రావడంతో బీజేపీ కొత్త పొత్తుల గురించి విస్తృత ప్రచారం జరుగుతున్నట్లుగా రాబోయే రోజుల్లో కొత్త పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.గతంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత .. వైఎస్ఆర్‌సీపీ ఎన్డీఏలో చేరేందుకు అంగీకారం తెలిపిందన్న ప్రచారం జరిగింది. టీడీపీని కూటమిలో చేరకుండా అడ్డుకోవడానికి జగన్ ఈ ఆఫర్ ఇచ్చారని చెప్పుకున్నారు. ఆ తర్వాత చంద్రబాబు కూడా ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో భేటీ అయ్యారు. దీంతో రెండు పార్టీల్లో ఏదో ఒకటి ఎన్డీఏలో చేరడం ఖాయమని చెబుతున్నారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేయడంతో ఎన్డీఏలో చేర్చుకునే ఆలోచన లేకపోవడంతోనే అలాంటి విమర్శలు చేశారని భావిస్తున్నారు.

# ఆర్మూర్ కాంగ్రెస్ నేతల తలోదారి

**నిజామాబాద్ , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ లో ఇప్పుడు మూడు ముక్కలాట నడుస్తోంది. ఒకప్పుడు డీఎస్ లాంటి నేతలు ఏక ఛత్రాధిపత్యం వహించిన ఈ నియోజకవర్గం.. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉండేది. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.. టికెట్ కోసం పోటా పోటీ రాజకీయాలతో పాటు, సయన్వయ లోపం ముగ్గురు కాంగ్రెస్ లీడర్లను దూరం చేస్తోంది..కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ గా ఉన్నా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ఇప్పుడు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారుతున్నాయనేది టాక్. నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ కు పట్టుంది?మైనారిటీలతో పాటు బీసీలలో పార్టీ క్యాడర్ బలంగా ఉంది. దీంతో అధిష్టానం బీసి నేతకు టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉందట? ఆ విషయం తెలిసిన ముగ్గురు బీసీ లీడర్లు ఎవరి గ్రూప్ వాళ్లు చేసుకొని రాజకీయం చేస్తున్నారు? దీంతో పార్టీకి నష్టం అని నెత్తి నోరు కొట్టుకుంటున్నా ఎవరూ వినడం లేదన్నటి కేడర్ మాట.నిజామాబాద్ అర్బన్ లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేశ వేణు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ ముగ్గురూ బీసీ సామజిక వర్గం. వారే ?వీరిలో మహేష్ కుమార్ గౌడ్ గతంలో ఇక్కడి నుంచి పోటి చేసి ఓడిపోయారు. మాజీ మేయర్ సంజయ్ కాంగ్రెస్‌లోకి రీఎంట్రీ ఇవ్వడంతో మహేష్ యాక్టివ్ అయ్యారు. అర్బన్ సీటు తనదే అంటూ ప్రచారం మొదలు పెట్టారు ఈ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్. సంజయ్ సైతం అర్బన్ సీటుపై ఉడుంపట్టు పడుతున్నట్టు సమాచారం.బీసీ వార్ లో టికెట్ సంజయ్ కి, తనకి కాకుంటే ఇంకో పేరును ప్రపోజ్ చేసాంట. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్? సిటీ ప్రెసిడెంట్ గా ఉన్నా కేశ వేణు అయితే తమకు ఎలాంటి.. ఇబ్బంది ఉండదని ప్రపోజల్ పెట్టినట్టు తెలుస్తోంది?వేణుకు డీఎస్ ఫ్యామిలితో పాటు.. మహేష్‌తో సంబంధాలు ఉండటంతో ప్లస్ అవుతుందని లెక్క లేస్తున్నారు? జిల్లా కాంగ్రెస్ పార్టీ.. కూడా కేశ వేణు పేరును ప్రతిపాదించిందట..మహేష్ కుమార్ గౌడ్ ఆర్మూరు నుండి పోటి చేసే ఆలోచనలో ఉండటంతో నిజామాబాద్ అర్బన్ లో సంజయ్ తో పడక కేశ వేణును సపోర్ట్ చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఇప్పటికే క్యాడర్ కు మహేష్ కుమార్ గౌడ్ సిగ్నల్స్ ఇచ్చేసారట?మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ధర్మపురి సంజయ్ ను ఎంకరేజ్ చేస్తుంటే? మహేష్ మాత్రం కేశ వేణు కు అన్ కండిషనల్ సపోర్ట్ ఇస్తున్నారట.మొత్తానికి క్యాడర్ లో కన్ ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్న ఈ సమస్యతొందరగా సమసి పోవాలని? ముగ్గురు కలిసివేదిక పంచుకుంటే చూడాలని ముచ్చట పడుతున్నారట కాంగ్రెస్ కార్యకర్తలు.

## కుటుంబ కలహాలతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆత్మహత్య

**కామారెడ్డి, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

కుటుంబ కలహాలతో ఒక ఆటవీ శాఖ అధికారి ఆత్మహత్య చేసుకున్నాడు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకట స్వామి ఈ నెల 10 న పురుగుల మందు తాగాడు. తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. వెంకటస్వామి ఆత్మహత్య కు భార్య సరిత, బామ్మర్ది రజినీకాంత్ కారణమంటూ పోలీస్ స్టేషన్ లో తల్లి లక్ష్మి ఫిర్యాదు చేసింది.

## మాజీ మంత్రుల భేటీ కాపు...మంత్రాంగమా

**విజయవాడ, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాస రావు, పొంగూరు నారాయణలు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బోళా శంకర్ సినిమా షూటింగ్ సెట్‌లో ఈ సమావేశం జరిగినట్లుగా తెలుస్తోంది. గంటా శ్రీనివాసరావు, చిరంజీవి మంచి మిత్రులు, అలాగే గంటా శ్రీనివాస రావు, పొంగూరు నారాయణలు వియ్యంకులు. వీరిద్దరూ కలిసి చిరంజీవి కలవడంతో తమ కుటుంబంలో ఏదో శుభకార్యానికి అహ్వానించేందుకు కలిసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సమావేశం పూర్తిగా ప్రైవేటు వ్యవహారం కావడంతో వివరాలు బయటకు చెప్పలేదు.గంటా శ్రీనివాసరావు, పొంగూరూ నారాయణలు గత ప్రభుత్వంలో మంత్రులగా పని చేశారు. కానీ టీడీపీ ఓడిపోయిన తర్వాత ఇద్దరూ సైలెంట్ అయ్యారు. పొంగూరు నారాయణపై ప్రభుత్వం పలు రకాల కేసులు పెట్టింది. అయిన న్యాయపోరాటం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచి మరోసారి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. గంటా శ్రీనివాసరావు ఇటీవలి కాలంలో టీడీపీలో యాక్టివ్ అయ్యారు. లోకేష్ పాదయాత్ర .. ఇతర అంశాల్లో తరచూ స్పందిస్తున్నారు. ప్రభుత్వాన్నీ విమర్శిస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వారిద్దరూ కలిసి చిరంజీవితో భేటీ కావడం సహజంగానే రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత.. చిరంజీవి మెల్లగా రాజకీయాలకు దూరమయ్యారు. రాజ్యసభ సభ్యత్వం ముగిసిన తర్వాత తాను ఇక క్రియాశీలక రాజకీయాలకు దూరమని ప్రకటించారు. ఆయనను తమ పార్టీలో చేర్చుకునేందుకు భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయినప్పటికి ఆయన మాత్రం తాను రాజకీయాలకు పూర్తిగా విరామం ప్రకటించేనని నిర్మొహమాటంగాప్రకటించారు. రాజకీయ కార్యక్రమాలకూ దూరంగా ఉంటున్నారు.రాజకీయ ప్రకటనలు కూడా చేయడం లేదు. అందుకే.. ఇప్పుడు గంటా శ్రీనివాసరావు, నారాయణలతో జరిగిన భేటీలోనూ రాజకీయం లేదని చెబుతున్నారు. గంటా శ్రీనివాసరావు చాలా తరచుగా చిరంజీవిని కలుస్తూ ఉంటారు. అలా కలిసినప్పుడల్లా రాజకీయ కలయికేనని మీడియాలో ప్రచారం జరుగుతూ ఉంటుంది. కానీ ఎప్పుడూ చిరంజీవి రాజకీయాల ప్రస్తావన తీసుకు రాలేదు. నిజానికి పవన్ కల్యాణ్ కూడా.. చిరంజీవి మద్దతు తమకు ఉంటుందని చెబుతారు కానీ.. నేరుగా తమ పార్టీ ప్రచారానికి వస్తారని ఎప్పుడూ చెప్పలేదు. మధ్యలో వైఎస్ఆర్‌సీపీ కూడా చిరంజీవికి రాజ్యసభ సీటు ఆఫర్ చేశారని చెప్పుకున్నారు. కానీ అన్నీ

## విద్యుత్ ఉత్పత్తిలో జెన్ కో ముందడుగు

**విజయవాడ , జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్ కో మరో ముందడుగు వేసింది. ఎన్టీటీపీఎస్ లో 800 మెగావాట్ల 8వ యూనిట్ విజయవంతంగా గ్రిడ్ కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు నిరంతరం నాణ్యమైన, తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను సరఫరా చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ మరో ముందడుగు వేసింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్లో స్టేజ్–5 కింద 800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించిన 8వ యూనిట్‌ను విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు. ఈ యూనిట్ బాయిలర్ సూపర్ క్రిటికల్ సాంకేతికత, శక్తి సామర్థ్య టర్బైన్, జనరేటర్‌తో 80 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. నీటిని ఆదా చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. యూనిట్‌ను పూర్తి లోడ్‌తో నడపడానికి రోజుకు దాదాపు 9500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరమవుతుంది. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే బూడిద వృథా అవ్వకుండా వంద శాతం వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లో కూడా 800 మెగావాట్ల యూనిట్–3 వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించారు. ఎన్‌టీటీపీఎస్‌లో కొత్త యూనిట్ ట్రయల్ ఆపరేషన్‌తో ఏపీ జెన్‌కో థర్మల్ ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం 8,789 మెగావాట్లకు చేరుకుంది. ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో రెండు 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్లు ఏపీలోనే ప్రారంభమవ్వడం విశేషమని జెన్ కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర గ్రిడ్‌కు ఏపీ జెన్‌కో రోజూ 102 నుంచి 105 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. ఇది మొత్తం వినియోగంలో దాదాపు 40 నుంచి 45 శాతంగా ఉందన్నారు.ఈ కొత్త యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని వచ్చే నెల చివరికల్లా మొదలయ్యేలా చూడాలని ఏపీ జెన్‌కో, బీహెచ్‌ఈఎల్, బీజీఆర్ ప్రతినిధులకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. గ్రిడ్ అనుసంధానం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు నిల్వలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన విద్యుత్ ఉత్పత్తిని సాధించాలన్నారు. విద్యుత్ రంగానికి సీఎం వైఎస్ జగన్, ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు. అత్యుత్తమ విధానాలు అవలంభించడానికి, కర్బన ఉద్గారాలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో, అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ నిర్వహణలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## స్కూలు బస్సుల తనిఖీలు

**యాదాద్రి, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతోటి రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. 18 బస్సులను పట్టుకున్నారు. అందులో రెండు బస్సులను సీజ్ చేయడం జరిగింది. మిగతా బస్సులకు సంబంధించిన ధృవీకరన పత్రాలను చెక్ చేస్తున్నారు. భువనగిరి చౌటుప్పల్ పోచంపల్లి ఆలేరు యాదగిరిగుట్ట ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. స్కూల్ విద్యార్థుల్ని తీసుకెళ్లి స్కూల్ బస్సులను పట్టుకోవడం జరిగింది. సరైన నిబంధనల ప్రకారం లేని బస్సులను సీజ్ చేశారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి అని రవాణాశాఖ అధికారులు అంటున్నారు.

# డబ్ల్యూటీసీ ఫైనల్లో 3 టెస్ట్ మ్యాచ్‌లా ?

- రోహిత్ శర్మవ్యాఖ్యలను కొట్టి పడేసిన గవాస్కర్

**ముంబై, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**



డబ్ల్యూటీసీ ఫైనల్లో 3 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఉండాలన్న భారత కెప్టెన్ రోహిత్ డిమాండ్‌పై బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఘాటుగా స్పందించారు. అలాంటి సూచన చేసిన రోహిత్ శర్మపై గవాస్కర్ మండిపడ్డారు. ప్రతి జట్టు ఇలాంటి పెద్ద ఈవెంట్లను ఆడే ముందు మానసికంగా సిద్ధంగా ఉండాలని సునీల్ గవాస్కర్ స్పష్టం చేశారు. డబ్ల్యూటీసీనైల్ చాలా కాలంగా నిర్ణయించబడిందని, తమరు తొలి మ్యాచ్‌లో ప్రవేశించడానికి ముందే నైల్ ఒక్కసారి మాత్రమే జరుగుతుందని, తమరు మానసికంగా సిద్ధంగా ఉండాలని రోహిత్ శర్మకు గవాస్కర్ సూచించారు. వచ్చే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడాలన్న రోహిత్ శర్మ సూచనను ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా తప్పుబట్టారు. అయితే 444 పరుగుల ఛేదనలో 234 పరుగులకే టీం ఇండియా ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆదివారం ఓవల్‌లో జరిగిన డబ్ల్యూటీస్సీ ÷నైల్లో ఆస్ట్రేలియాపై భారత్ 209 పరుగుల తేడాతో ఓడిపోయింది. మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ మీడియాతో మాట్లాడుతూ తాను డబ్ల్యూటీస్సీ ÷నైల్ కోసం 3-టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడాలనుకుంటున్నానని చెప్పారు. తాము చాలా కష్టపడ్డామని, బాగా పోరాడామని, కానీ తాము కేవలం 1 గేమ్ ఆడినట్లు చెప్పారు. తదుపరి ఫైనల్లో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఉంటుందని తాను భావిస్తున్నానని రోహిత్ శర్మ పేర్కొన్నారు.

# 16నుంచి 5 టెస్టుల యాషెస్ సీరిస్

- మా దూకుడు తగ్గదన్న ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్

**లండన్, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**




యాషెస్ సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బాంబ్ పేల్చాడు. ప్రత్యర్థి ఆస్ట్రేలియా అయినా.. మరే జట్టు అయినా సరే తాము బాజ్‌బాల్ తరహా గేమ్ ఆడతామని అన్నాడు. తమను ఓడించడం అంత సులువు కాదని చెప్పకనే చెప్పిన అతను పరోక్షంగా ఆస్ట్రేలియాను హెచ్చరించాడు. 'యాషెస్ సిరీస్‌లో మాకు ఆస్ట్రేలియా నుంచి గట్టి పోటీ ఎదురవుతుందని తెలుసు. అయితే.. విజయం సాధించేందుకు మా దగ్గర సూపర్ టెక్నిక్ ఉంది. అదే 'బాజ్‌బాల్'. మా దూకుడైన ఆట ప్రత్యర్థిని బట్టి మారదు 'అని స్టోక్స్ తెలిపాడు. అంతేకాదు యాషెస్ కోసమని తమ అటాకింగ్ గేమ్‌ను మార్చుకుంటే.. గత సంవత్సర కాలంగా తాము పడుతున్న కష్టానికి అర్థమే ఉండదని స్టోక్స్ అన్నాడు. 5 టెస్టుల యాషెస్ సిరీస్ జూన్ 16న మొదలుకానుంది. రెండు రోజుల క్రితమే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో గెలిచిన ఆస్ట్రేలియా జోరు మీద ఉంది. భారత జట్టును 209 పరుగుల తేడాతో ఓడించిన ఆసీస్ తొలిసారి టెస్టు గదను సొంతం చేసుకుంది. మెక్‌కల్లమ్ హెడ్‌కోచ్‌గా వచ్చాక ఇంగ్లండ్ జట్టు ఆట మారిపోయింది. పవర్ హిట్టర్ అయిన ఈ న్యూజిలాండ్ మాజీ ఆటగాడి నిక్ నేమ్.. బాజ్ బాల్. దాంతో, అతడు ఇంగ్లండ్ ఆటగాళ్లకు చెప్పిన ధనాధన్ బ్యాటింగ్ టెక్నిక్.. 'బాజ్‌బాల్'టెక్నిక్‌గా పేరొందింది. ఇంగ్లండ్ జట్టు అదే తరహా ఆటతో సొంత గడ్డపై చెలరేగి ఆడింది. పాకిస్థాన్ టూర్‌లోనూ టెస్టు సిరీస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే బాజ్ బాల్ ఆటతో టెస్టు చాంపియన్ ఆస్ట్రేలియాను చిత్తు చేయాలని స్టోక్స్ బృందం భావిస్తోంది. గత ఏడాది ఆసీస్ పర్యటనలో ఇంగ్లండ్ యాషెస్ సిరీస్ కోల్పోయింది. దాంతో, ఈసారి సొంత గడ్డపై కమిన్స్ సేనను చిత్తు చేయాలని ఇంగ్లండ్ జట్టు కసితో ఉంది.

# డబ్ల్యూటిసి మూడో సైకిల్

- కరీబియన్ టీమ్‌తో రెండు టెస్టుల సిరీస్
- 12 నుంచి విండీస్ టూర్‌కు టీమిండియా

**న్యూఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మూడో సైకిల్‌లో టీమ్‌ఇండియా తొలుత వెస్టిండీస్ ను ఢీకొట్టనుంది. కరీబియన్ టీమ్‌తో రెండు టెస్టుల సిరీసు ఆడనుంది. జులై 12 నుంచి సుదీర్ఘ ఫార్మాట్ మొదలవుతుంది. పదేళ్ల తర్వాత తొలిసారి డొమినికాలో భారత జట్టు టెస్టు మ్యాచ్ ఆడుతుండటం గమనార్హం. ట్రినిడాడ్‌లోని క్వీన్స్‌పార్క్ ఓవల్‌లో రెండో టెస్టు జులై 20న ఆరంభమవుతుంది. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ముగిసిన వెంటనే మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీసులు మొదలవుతాయి. మొత్తంగా ఆగస్టు 13న ఈ పర్యటన ముగుస్తుంది. ఆఖరి రెండు టీ20లకు అమెరికాలోని ఫ్లోరిడా ఆతిథ్యం ఇవ్వనుంది. లాడర్‌హిల్ స్టేడియంలో మ్యాచులు జరుగుతాయి. బార్బడోస్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో రెండు వన్డేలు, ఆ తర్వాత మూడో వన్డే, మొదటి టీ20 ట్రినిడాడ్‌లో జరుగుతాయి. రెండు, మూడో టీ20 గయానాలో నిర్వహిస్తారు. తెల్ల బంతి క్రికెట్లో టీమ్‌ఇండియాకు ఆతిథ్యం ఇచ్చేందుకు మేం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. కరీబియన్ దీవులు, అమెరికాలో మ్యాచులను వీక్షించేందుకు అభిమానులను ఆహ్వానిస్తున్నాం. మొత్తం 18 రోజుల పాటు క్రికెట్ మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేయనుంది. క్రికెట్ లవర్స్ దీనిని ఆస్వాదించాలని కోరుకుంటున్నాం' అని క్రికెట్ వెస్టిండీస్ సీఈవో జానీ గ్రేవ్ మీడియాకు తెలిపారు. 'లాడర్‌హిల్‌లోని బ్రోవర్డ్ కౌంటీ క్రికెట్ మైదానంలో మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు ఐసీసీ టీ20 ప్రపంచకప్ బృందంతో మేం కలిసి పనిచేస్తున్నాం. రాబోయే టీ20 ప్రపంచకప్ మ్యాచులకు ఉపయోగపడేలా కొత్త స్టాండ్లు, హాస్పిటాలిటీ సౌకర్యాలను కల్పించనున్నాం. మెగా టోర్నీ ప్రణాళికలకు టీమ్‌ఇండియాతో రెండు మ్యాచులు ఎంతో కీలకం అవుతాయి' అని గ్రేవ్ అన్నారు. టీమ్‌ఇండియా 2011లో తొలిసారి డొమినికాలో టెస్టు క్రికెట్ ఆడింది. విండ్‌సార్ పార్క్ ఇందుకు ఆతిథ్యం ఇచ్చింది. త్వరలో ఇక్కడ జరగబోయే మ్యాచులో లోకల్ బాయ్ అలిక్ అథనేజ్ తలపడే అవకాశం ఉంది. అతడు వన్డేల్లో అరంగేట్రంలోనే అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేశాడు. టెస్టుల్లోనూ అరంగేట్రం చేయనున్నాడు. సొంత దేశంలో వెస్టిండీస్ టెస్టు రికార్డు ఈ మధ్య కాలంలో మెరుగవుతోంది. చివరి రెండు సిరీసుల్లో విజయం సాధించింది. బంగ్లాదేశ్, ఇంగ్లాండ్‌ను ఓడించింది. కాగా కరీబియన్ గడ్డపై టీమ్‌ఇండియాకూ అద్భుతమైన రికార్డు ఉంది. ఆ దేశంలో ఆడిన చివరి నాలుగు టెస్టు సిరీసులను కైవసం చేసుకుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ రెండు సైకిళ్లలో టీమ్‌ఇండియా ఫైనల్ చేరుకుంది. అయితే వరుసగా రెండింట్లోనూ ఓటమి చవిచూసింది. మొదటి సారి న్యూజిలాండ్, రెండోసారి ఆస్ట్రేలియా చేతుల్లో పరాజయం పాలైంది.

# ఇంటివాడు కాబోతున్న తుషార్ దేశ్‌పాండే

**చిన్నప్పటి క్లాస్‌మేట్ నభతో నిశ్చితార్థం**

**న్యూఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

ఐపీఎల్ 16వ సీజన్ లో అదరగొట్టిన తుషార్ దేశ్‌పాండే త్వరలోనే ఒక ఇంటివాడు కానున్నాడు. ఈ చెన్నై సూపర్ కింగ్స్ యంగ్ ఫాస్ట్ బౌలర్ తన చిన్ననాటి స్నేహితురాలిని పెళ్ళి చేసకోబోతున్నాడు. మంగళవారం అతడి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. దేశ్‌పాండే, నభ గడ్డంవర్ ఇద్దరూ చిన్నప్పుడు ఒకే బడిలో చదువుకున్నారు. ఈ చెన్నై సూపర్ కింగ్స్ యంగ్ ఫాస్ట్ బౌలర్ తన చిన్ననాటి స్నేహితురాలిని పెళ్ళి చేసకోబోతున్నాడు. ఈరోజు అతడి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. చిన్నప్పటి నుంచి మొదలైన స్నేహం కాస్త ఆ తర్వాత ప్రేమగా మారింది. వీళ్ల ప్రేమకు ఇరుకుటుంబాలు అంగీకారం తెలపడంతో ఎంగేజ్‌మెంట్ నిర్వహించారు. నభకు నా స్కూల్ క్రష్ నుంచి భార్యగా ప్రమోషన్ వచ్చింది' అని ఆసక్తికర క్యాప్షన్ రాశాడు. తుషార్ దేశ్‌పాండే, నభ ఎంగేజ్‌మెంట్‌కు సీఎస్కే ఆటగాడు శివం దూబే హాజరయ్యాడు.



# టెస్ట్ కెప్టెన్సీ నుంచి కోహ్లీ హఠాత్తుగా తప్పుకున్నాడు

**అందుకే తరవాత రోహిత్ బెటర్‌గా కనిపించాడు: గంగూలీ**

**న్యూఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్) :**

విరాట్ కోహ్లీ హఠాత్తుగా టెస్టు కెప్టెన్సీ ఎందుకు వదిలేశాడో ఇప్పటికీ తెలియదని సౌరవ్ గంగూలీ అన్నాడు. అతడి నిర్ణయంతో బీసీసీఐ బిత్తరపోయిందన్నాడు. అతడి తర్వాత నాయకత్వానికి రోహిత్ శర్మే అత్యుత్తమంగా కనిపించాడని పేర్కొన్నాడు. ఐసీసీ టోర్నీల్లో టీమ్‌ఇండియా ప్రదర్శన బాగానే ఉందన్నాడు. కేవలం సెమీస్ లేదా ఫైనల్లోనే ఓడిపోతోందని వెల్లడించాడు. క్రీజులో నిర్భయంగా ఆడితే ఫలితం వస్తుందని సూచించాడు. టీమ్‌ఇండియా 2022లో దక్షిణాఫ్రికాలో పర్యటించింది. ఆ టెస్టు సిరీస్‌లో ఓడిపోగానే విరాట్ కోహ్లీ వెంటనే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. 'విరాట్ టెస్టు కెప్టెన్సీ నిష్క్రమణకు బీసీసీఐ అస్సలు సిద్ధంగా లేదు. దక్షిణాఫ్రికా పర్యటన తర్వాత మేమిది ఊహించలేదు. నాయకత్వం ఎందుకు వదిలేశాడో అతడే చెప్పాలి. అయితే దాని గురించి ఇప్పుడు మాట్లాడుకోవడం సందర్భం కాదు' అని దాదా చెప్పాడు. విరాట్ తర్వాత టీమ్‌ఇండియాకు ఒక కెప్టెన్ కావాలి. మాకప్పుడు రోహిత్ శర్మ అత్యుత్తమంగా అనిపించాడు. అతడు ఐదు ఐపీఎల్ ట్రోఫీలు గెలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాడు. ఆసియాకప్ సైతం గెలిచాడు. బీసీసీఐకి అంతకు మించి బెస్ట్ ఆప్షన్ దొరకలేదు' అని గంగూలీ అన్నాడు. టీమ్‌ఇండియా ప్రదర్శన మరీ తీసిపోలేదని గంగూలీ అంటున్నాడు. 'పదేళ్లలో ఐసీసీ టోర్నీల్లో టీమ్‌ఇండియా 4 ÷నైళ్లు, 3 సెమీ ÷నైళ్లు ఆడింది. అంటే జట్టు బాగా ఆడినట్టే కదా. కాకపోతే ఫైనల్స్ గెలవలేదు. ఇది 90 పరుగుల వద్దే ఔటవ్వడం వంటిది. త్వరలోనే టీమ్‌ఇండియా ఛాంపియన్‌షిప్ గెలుస్తుందని ఆశిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, బుమ్రా, షమి, సిరాజ్ ఇతర ఆటగాళ్లతో కూడిన బృందం ఛాంపియన్‌షిప్‌లు గెలవగలదు. ఫియర్ లెస్ క్రికెట్ ఆడాలని వారికి చెబుతున్నాం. మైదానంలో తమను తాము ఎక్స్‌ప్రెస్ చేసుకోవడం ముఖ్యం' అని దాదా చెప్పాడు. 'రెండేళ్ల క్రితం టీమ్‌ఇండియా డబ్ల్యూటీస్సీ ÷నైల్లో ఓడింది. కానీ ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరుకుంది. అంటే సెలక్టర్లు పనిమంతుల్నే ఎంపిక చేస్తున్నట్టు కదా. నాకు రోహిత్‌పై చాలా నమ్మకం ఉంది. అతడు, ఎంఎస్ ధోనీ ఐదు ఐపీఎల్ ట్రోఫీలు గెలిచారు. ఐపీఎల్ గెలవడం అంత సులభమేమీ కాదు. ప్రపంచకప్ కన్నా ఐపీఎల్ ట్రోఫీ గెలవడమే కష్టం. ఎందుకంటే ఇందులో 14 మ్యాచులు ఆడాక ప్లేఆఫ్‌కు చేరుకుంటారు. అదే వరల్డ్ కప్‌లో 4-5 మ్యాచులాడితే సెమీస్ చేరొచ్చు. ఐపీఎల్‌లో ట్రోఫీ గెలవాలంటే 17 మ్యాచులు ఆడాల్సి ఉంటుంది' అని గంగూలీ చెప్పాడు.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM